జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | గురువారం 1 అక్టోబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 69 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

# యూఎల్‌సీ భూముల రిజిస్ట్రేషన్లు నో!

- 22ఏ ఆస్తుల రిజిష్ట్రేషన్లకు ససేమిరా!
- యూఎల్‌సీ భూముల్లోని నిర్మాణాలపై స్పష్టత లేదంటూ దాటవేత
- ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయని సబ్ రిజిస్ట్రార్లు
- ఆందోళనలో లక్షలాది మంది బాధితులు




అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) భూముల్లోని ప్లాట్లు, ఫ్లాట్లు, ఇళ్ల నిర్మాణాలను రిజిస్టర్ చేయడానికి రిజిష్ట్రేషన్ శాఖ అధికారులు ససేమిరా అంటున్నారు. తమకు వీటికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు లేవంటూ దాటవేస్తున్నారు. వాస్తవానికి నిషేధిత జాబితా (22ఏ) ఉన్నా హెచ్ఎండీఏ, డీటీసీపీ, జీహెచ్ఎంసీలు అనుమతులున్న లే అవుట్‌లు లేదా నిర్మాణాల రిజిష్ట్రేషన్‌కు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తద్వారా లక్షలాది మందికి ఉపశమనం కలుగుతుందని స్పష్టం చేసింది. కానీ యూఎల్‌సీ భూముల విషయంలో స్పష్టత ఇవ్వలేదంటూ సబ్ రిజిస్ట్రార్‌లు రిజిష్ట్రేషన్లు చేయడానికి నిరాకరిస్తున్నారు. యూఎల్‌సీ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఉన్నాయి తప్ప...రిజిష్ట్రేషన్ చేయాలంటూ తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని వారు చెబుతున్నారు. 2016కు ముందు యూఎల్‌సీ భూమల క్రమబద్ధీకరణ చేసుకున్న దరఖాస్తులు మాత్రమే పరిశీలించాలంటూ కలెక్టర్‌కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అంటున్నారు. అయితే ఈ పది సంవత్సరాల కాలంలో యూఎల్‌సీ భూముల్లో వేలాది కాలనీలు, నిర్మాణాలు వెలిశాయి.

## దివ్యాంగ విద్యార్థులు సమాజంలో ఇతరులతో సమానంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి



రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

- తల్లిదండ్రులు ధైర్యంగా తమ పిల్లలను పాఠశాలలకు పంపించి ప్రోత్సహించాలి: రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు
- శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు, తల్లిదండ్రుల కోసం సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

## ఎస్‌బీఎంయూ 2.0 ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలి

- ఎంఎంసీ పరిధిలో సుస్థిర వ్యర్థ నిర్వహణకు పలు కీలక నిర్ణయాలు
- కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్



**ఉప్పల్,సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి** :మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్బిఎంయూ 2.0 ప్రాజెక్టుల పురోగతిపై ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఎస్‌బీఎంయూ 2.0 కింద చేపడుతున్న ప్రాజెక్టుల అమలు తీరును, పెండింగ్ పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ప్రాజెక్టుల అమలును క్షేత్రస్థాయి లో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత కాలపరిమితిలో అన్ని పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గేటెడ్ కమ్యూనిటీ ల్లో ఏరోబిన్ కంపోస్టర్ల ఏర్పాటు ఎంఎంసీ పరిధిలోని అన్ని గేటెడ్ కమ్యూనిటీలలో తడి వ్యర్థాలను అక్కడికక్కడే శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే విధంగా ఏరోబిన్ కంపోస్టర్లను ఏర్పాటు చేయించాలని కమిషనర్ ఆదేశించారు.

## పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విస్తృతంగా నిర్వహించాలి:

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** 2027 మార్చిలో జరగనున్న మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గాల వారిగా చేపడుతున్న పట్టభద్రుల అవగాహన సమావేశాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



# జాతీయ స్థాయి సాంకేతిక పోటీలకు వేదికగా నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల

**7 రాష్ట్రాల నుంచి 580 మందికి పైగా విద్యార్థులు.. 145కి పైగా జట్ల నమోదు**




**మేడ్చల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో "36 గంటల కోడ్ స్టార్మ్--2కె26" పేరిట జాతీయ స్థాయి కోడింగ్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏడు రాష్ట్రాల్లోని 85 కళాశాలలకు చెందిన 580 మందికి పైగా విద్యార్థులు 145కి పైగా జట్లుగా ఈ పోటీలకు నమోదు చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్ఎస్‌బీసీ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ అసోసియేట్ డైరెక్టర్, ఆపరేషన్ అండ్ రెసిలియన్స్ రిస్క్ స్పెషలిస్ట్ మీనాక్షి జైన్, గౌరవ అతిథులుగా జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డా. కె.పి. సుప్రీతి, మైక్రోసాఫ్ట్ ప్రిన్సిపల్ డేటా సైంటిస్ట్ డా. చ. శ్రీవాత్సవ, స్కైడీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు కె. వెంకట రమణ, శ్రీనిధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, శ్రీనిధి యూనివర్సిటీ గ్రూప్ డైరెక్టర్ డా. వై. వాసుదేవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీనాక్షి జైన్ మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని, ఆసక్తిని పెంపొందించడంతో పాటు అనుభవాన్ని అందిస్తాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, అది సమస్యకు పరిష్కార మార్గాన్ని సూచించగలదే తప్ప అదే పరిష్కారం కాదని అన్నారు. డా. కె.పి. సుప్రీతి మాట్లాడుతూ భారతీయ విద్యా వ్యవస్థపై మరింత దృష్టి సారించాలని, భారతీయ సంస్కృతి, క్రీడలకు సాంకేతికతను అనుసంధానించాలని సూచించారు. డా. చ. శ్రీవాత్సవ మాట్లాడుతూ ఒక సమస్యను చిన్న చిన్న భాగాలుగా విభజించి, వాటిని అనుసంధానం చేసుకుంటూ పరిష్కరించడం సులభమవుతుందని, ప్రతి సౌకర్యాన్ని ఒక అంశంగా భావించి పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. కె. వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రాంగణ నియామకాల్లో ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే విద్యార్థులకు అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. డా. వై. వాసుదేవరావు మాట్లాడుతూ ప్రతి తప్పును వైఫల్యంగా భావించకుండా దానిని ఒక పాఠంగా తీసుకోవాలని, సమిష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని, గెలుపు కంటే నేర్చుకోవడమే ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డా. ఏ. మోహన్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంతో పాటు కొత్త పరిచయాలు, సంబంధాలు పెంచుకునేందుకు ఇటువంటి వేదికలు ఉపయోగపడతాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకానాథం మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల విద్యార్థుల నుంచి భారీ స్పందన రావడం సంతోషంగా ఉందని, చిన్న ఆవిష్కరణ కూడా దేశ అభివృద్ధికి గొప్ప సహకారం అందించగలదని అన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె. నర్సింహారెడ్డి, కోశాధికారి జె. త్రిలోక్ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్, సీడీసీ డీన్ ప్రొ. నిఖిత రెడ్డి, శిక్షణ, ప్రాంగణ నియామకాల అధికారి డా. శోభన్, సహ కన్వీనర్లు డా. నవీన్ కుమార్, డా. కె. అనురాధ, డా. పి. దిలీప్ రెడ్డి, డీన్ ఐసీటీ శ్రీనివాస్, సిఎస్ఈ విభాగాధిపతి ప్రొ. రమేశ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి ప్రొ. జి.వి.వి. వరప్రసాద్, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డా. కోటేశ్వర్, ఐటీ విభాగాధిపతి ప్రొ. సౌమ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మూసి భూసేకరణపై రైతులతో ఆర్డీఓ వెంకట్ రెడ్డి సమావేశం..

**ఎకరానికి 1800 గజాలు ఇవ్వాలని వినతి**

**కన్వర్షన్,రిజిస్ట్రేషన్ ఫీజులు మాఫీ చేయాలని రైతుల విజ్ఞప్తి**

**రైతులకు న్యాయం చేయాలని మాజీ మేయర్ అమర్ సింగ్ డిమాండ్**



**మేడిపల్లి,సెప్టెంబర్30(ప్రజా జ్యోతి ) :** మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ లిమిటెడ్ పరిధిలో ప్రతిపాదిత భూసేకరణ, భూ మార్పిడి అంశాలపై బుధవారం పీర్జాదిగూడలోని మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఆర్డీఓ వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ ఎం.వెంకట నరసింహ రెడ్డి,రెవెన్యూ అధికారులు,ప్రభావిత రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఎకరానికి 1400 గజాల స్థలాన్ని ఇవ్వాలని ప్రతిపాదించగా రైతులు మాత్రం ప్రస్తుత భూముల మార్కెట్ విలువలను దృష్టిలో ఉంచుకుని ఎకరానికి 1800 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.నగర విస్తరణతో పరివాహక ప్రాంతాల్లో భూముల విలువ గణనీయంగా పెరిగిందని అందువల్ల తమకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.అలాగే భూముల కన్వర్షన్‌ను ఉచితంగా చేపట్టడంతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజులను పూర్తిగా మాఫీ చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో భూములను మల్టీపర్పస్ వినియోగానికి అనుమతించేలా స్పష్టమైన హామీలు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ మూసి అభివృద్ధి ప్రాజెక్టు నగరాభివృద్ధికి కీలకమైనదేనని అయితే రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం గజం స్థలం లక్షల రూపాయల విలువ పలుకుతున్న నేపథ్యంలో రైతులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి వర్గానికీ సంక్షేమం అందుతున్నట్లే భూములు కోల్పోతున్న రైతులకు కూడా పూర్తి న్యాయం జరగాలని అన్నారు.రైతుల అభిప్రాయాలు సూచనలను అధికారులు నమోదు చేసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బొమ్మల శ్రీరాములు, బద్దం జంగారెడ్డి, నరహరి,యాసారం శ్రీనివాస్, కుమ్మరి నర్సింహ,పరతం కృష్ణ,బొమ్మల రంగ నాయకులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రోఆర్క్ 20 వసంతాల వేడుకలు

**నూతన ఆవిష్కరణలు, ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యంగా రెండు రోజుల సమ్మేళనం**




(L-R) Mr Ajay Jain, Founder & Managing Partner, SilverX Fund; Mr Venkatesh Kadem, Managing Director, Prorch IT Solutions Pvt. Ltd.; Ms Swarna Latha Kaveti, Manager Finance, Proarch IT Solutions Pvt. Ltd.; Ms Prerana Nayak, General Manager (Health India), Microsoft AI; Mr Santosh Kaveti, Chief Executive Officer & Founder, Proarch IT Solutions Pvt. Ltd.; Mr Sandeep Srivastava, Director of product Management, Agentic AI, Microsoft; Mr Anirudh Prabhakaran, Chief Financial Officer, Proarch IT Solutions Pvt. Ltd.; Mr Ben Wilcox, Chief Technology Officer, Proarch IT Solutions Pvt. Ltd.; Mr Lakshman Kaveti, MD and Chief Data, Proarch IT Solutions Pvt. Ltd. & Mr Chand Narayan, Founder & CEO, Hum Consulting; at the 20th Anniversary celebrations of ProArch, today at Serene Resorts & Conventions, Shamshabad.

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** డేటా, ఏఐ, మైక్రోసాఫ్ట్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ ద్వారా ఆధునికీకరణ,భద్రత, వృద్ధికి తోడ్పడుతున్న ప్రముఖ విశ్వసనీయ సాంకేతిక భాగస్వామి ప్రోఆర్క్ తన 20వ వార్షికోత్సవాన్ని శంషాబాద్, పెద్దాషాపుర్ లోని సెరీన్ రిసార్ట్స్ ఒ కన్వెన్షన్స్‌లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా ప్రోఆర్క్ సీఈవో సంతోష్ కావేటి మాట్లాడుతూ... ఇరవై ఏళ్ల క్రితం ప్రోఆర్క్ ఒక సాధారణ నమ్మకంతో ప్రారంభమైందన్నారు.సరైన వ్యక్తులు ఒక లక్ష్యం కోసం కలిసి పని చేస్తే సాంకేతికత ఇచ్చే వాగ్దానానికి వ్యాపారంలో అది వాస్తవంగా అందించే ఫలితాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చగలమని బలంగా నమ్మామన్నారు.క్లౌడ్, డేటా,సైబర్ సెక్యూరిటీ, ప్రస్తుత ఏఐ వరకు చోటుచేసుకున్న ప్రతి సాంకేతిక విప్లవంలోనూ ఆ నమ్మకమే మమ్మల్ని ముందుకు నడిపించిందని తెలిపారు. ఈ మైలురాయి మా ఉద్యోగుల నిబద్ధతకు, క్లయింట్ల నమ్మకానికి,మా ప్రయాణంలో భాగమైన మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలకు దక్కుతుందన్నారు.ప్రస్తుతం ఏఐని కేవలం ప్రయోగ దశ నుంచి ప్రత్యక్ష వినియోగంలోకి తీసుకువస్తున్న తరుణంలో మా లక్ష్యం ఒక్కటేనన్నారు,అది బలమైన పునాది నిర్మించడం, వ్యాపారాన్ని సురక్షితంగా ఉంచడం, దీర్ఘకాలిక ఫలితాలను అందించడం అన్నారు. ప్రోఆర్క్ ప్రయాణంలో అత్యంత ఉత్తేజకరమైన అధ్యాయం ఇంకా ముందుందన్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ ప్రతినిధుల ఆధ్వర్యంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతపై కీనోట్ సెషన్, బిజినెస్ షోకేస్, సాంస్కృతిక వేడుకలతో పాటు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే 5కే రన్ నిర్వహించారు. రెండు దశాబ్దాల ప్రస్థానాన్ని పునఃసమీక్షించుకోవడానికి, ఉద్యోగుల మధ్య అనుబంధాలను బలోపేతం చేయడానికి, సంస్థ సాధించిన విజయాలను సంబరంగా జరుపుకోవడానికి దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఈ వేడుకల్లో ఒకే వేదికపైకి వచ్చారు. ఈ కార్యక్రమం మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం ప్రతినిధులు సందీప్ శ్రీవాస్తవ, ప్రేరణ నాయక్ ల స్ఫూర్తిదాయక కీనోట్ ప్రసంగంతో ప్రారంభమైంది. వేగంగా ఎదుగుతున్న కృత్రిమ మేధ ముఖచిత్రం, సరికొత్త ఆవిష్కరణలు,టెక్నాలజీ-వ్యాపార రంగాల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న నూతన అవకాశాలపై వారు ఉద్యోగులకు విలువైన సూచనలు, సమాచారాన్ని అందించారు.ప్రోఆర్క్ సామాజిక బాధ్యత విభాగమైన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, శ్రేయస్సు, సమాజ హితాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన 5కే రన్‌తో ఈ వేడుకలు ముగిశాయి. ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా ఈ రన్‌లో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి**

**ఎస్సీ సెల్ డివిజన్ కమిటీల ప్రకటనలో డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల పరిధిలో కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలని మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మేడిపల్లి డివిజన్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పంగ రాజుకు నియామకపు పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం పంగ రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మేడిపల్లి డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అప్పగించిన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కావాలి చంద్రయ్య, మేడిపల్లి డివిజన్ నాయకులు కాటపాక భరత్,కళ్ళేపల్లి నవీన్ కుమార్ తదితర పాల్గొన్నారు.ఎ

# యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన లేకుండా వాడొద్దు

**మైసమ్మగూడలో ఫార్మసీ విద్యార్థుల అవగాహన ర్యాలీ**

**మేడ్చల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఫార్మసీ కళాశాలలో



జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. యాంటీబయాటిక్స్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేలా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మువ్వల సుధాకర్ మాట్లాడుతూ యాంటీబయాటిక్స్‌ను అవసరానికి మించి లేదా వైద్యుల సూచనలు లేకుండా వినియోగించడం వల్ల ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా జలుబు, వైరల్ జ్వరాలు వంటి వైరస్‌ల వల్ల వచ్చే అనారోగ్యాలకు యాంటీబయాటిక్స్ స్వయంగా వాడటం సరైన పద్ధతి కాదన్నారు. వైద్యుల సూచన లేకుండా యాంటీబయాటిక్స్‌ను కొనుగోలు చేయడం, మందుల దుకాణాల్లో అనుమతి లేకుండా విక్రయించడం వంటి చర్యలను నివారించాలని సూచించారు. వైద్యులు సూచించిన మోతాదు, వ్యవధి మేరకే మందులను వినియోగించాలని, మధ్యలో ఆరోగ్యం మెరుగుపడిందని సొంతంగా మందులు నిలిపివేయకూడదని అవగాహన కల్పించారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వల్ల మందులకు సూక్ష్మజీవులు లొంగని పరిస్థితి ఏర్పడి భవిష్యత్తులో సాధారణ ఇన్‌ఫెక్షన్ల చికిత్స కూడా క్లిష్టంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు వీధి నాటకాలు, కార్టూన్ ప్రదర్శనలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. శ్రీధర్, అధ్యాపక సిబ్బంది, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పీవీ హైస్కూల్‌లో ఘనంగా విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకరణ




**మేడ్చల్, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మేడ్చల్‌లోని పీవీ హైస్కూల్‌లో విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన భావన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా నూతన విద్యార్థి నాయకులను పరిచయం చేసి వారికి బాధ్యతలు అప్పగించారు. హెడ్ బాయ్‌గా శ్రీహర్ష, హెడ్ గర్ల్‌గా హాసిని బాధ్యతలు స్వీకరించారు. విద్యార్థి నాయకులు పాఠశాల నియమ నిబంధనలను పాటిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని నిర్వాహకులు సూచించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తనను అలవర్చుకోవడం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కె.రామేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ నరసింహులు గౌడ్, ఇన్‌చార్జ్ అనిత ప్రియ, అఫ్రీన్ బేగం పేర్కొన్నారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పాఠశాల ప్రతిష్ఠను పెంచేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతంత్ర, వసంత, నజీమా, వ్యాయామ ఉపాధ్యాయుడు మోహన్, ప్రవీణ్‌తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల సీఎం సభకు కంటోన్మెంట్ కాంగ్రెస్ శ్రేణుల తరలింపు




**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 30.(ప్రజా జ్యోతి):** సిరిసిల్లలో నిర్వహించనున్న సీఎం సభను విజయవంతం చేసేందుకు కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో పికెట్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిరిసిల్లకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, సీఎం సభను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. నాయకులు, కార్యకర్తల సమష్టి భాగస్వామ్యంతో సభను విజయవంతం చేసేందుకు కంటోన్మెంట్ నుంచి భారీగా తరలివెళ్లినట్లు పేర్కొన్నారు.

# "స్వచ్ఛతాహి సేవా నినాదం" సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు




**ఉప్పల్,సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :** స్వచ్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛతాహి సేవ నినాదంతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోనల్ ఆఫీస్ యందు తక్కువ ఖర్చుతో సులభంగా,ఏరోబిన్ విధానము ద్వారా చెత్తను కంపోస్ట్ చేసి ఎరువు తయారు చేసే విధానంపై ఉప్పల్ జోన్ అన్ని మున్సిపల్ సర్కిల్లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి అవగాహన కలిగించుటకు గాను కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమం మారి ఎన్జీవో ఆర్గనైజేషన్, మదర్ సన్,ఎస్. ఓ. ఆర్. టి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి వెల్ఫేర్ అసోసియేషన్ వారందరికీ కంపోస్టు విధానాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమానికి కాప్రా సర్కిల్ విస్టా హోమ్స్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్, పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా కాలనీలో, గేటెడ్ కమ్యూనిటీలలో అపార్ట్మెంట్స్ లలో, కమర్షియల్ విభాగాలలో, ప్రచారం చేస్తూ అవగాహన కల్పించనున్నట్లు అధికారులు తెలియజేశారు. అందువల్ల మన ఇంటి నుండి వచ్చే చెత్తను మనమే ఎరువుగా తయారు చేసుకుని మొక్కలకు వాడుకోవడం వలన పర్యావరణము పరిశుభ్రత స్వచ్ఛమైన వాతావరణాన్ని పొందవచ్చు అని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారి అభిప్రాయాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ ఉప్పల్ జోన ల్ కోఆర్డినేటర్ ఏ . ప్రేమలత ఉప్పల్ సర్కిల్ ఏ.ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ జై పుష్పలత, మారి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ ఓ ఆర్ టి, పూర్ణ చంద్రిక, కాప్రా సర్కిల్ సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ పాల్గొన్నారు.

# రామంతపూర్‌లో ఘనంగా గ్యారమీ ఉత్సవాలు

రోషన్ అలీ బాబా దర్గా వద్ద భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా అన్నదానం



**ఉప్పల్,సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి :** రామంతపూర్ మెయిన్ రోడ్డులోని రోషన్ అలీ బాబా దర్గా వద్ద మహమ్మద్ అబ్బ పైజాన్ ఆధ్వర్యంలో గ్యారమీ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మికత తో పాటు సేవాభావాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, భక్తులు కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్, మహమ్మద్ నయీమ్, ఉపేందర్ రెడ్డి, ఎండీ జాంగీర్, ఎండీ షఫీ, విజయ భాస్కర్, గంగాపుత్ర అశోక్, గంగాపుత్ర ఎండీ మతీన్, సదన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.గ్యారమీ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు మహమ్మద్ అబ్బ పైజాన్ పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్,సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి:** ఉప్పల్ మండల రెవెన్యూ కార్యాలయం లో ఉప్పల్ మండలానికి చెందిన 71 మందికి కల్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేశారు,ఈ సందర్బం గా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ మండల రెవెన్యూ అధికారి పూల్ సింగ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాత నేరస్థుడి అరెస్టు

పాత నేరస్తుడి అరెస్టు

రూ.2.50 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం



**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన పాత దొంగతనం కేసుల్లో నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.2.50 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు మేడిపల్లి సీఐ డి. జలంధర్‌రెడ్డి తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బబ్లు పాశ్వాన్ (45) ప్రస్తుతం నగరంలోని చింతల్–జీడిమెట్ల ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. ఇతనిపై గతంలో పలు దొంగతనం కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన తొమ్మిది దొంగతనం కేసులకు సంబంధించి బబ్లు పాశ్వాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో అతడు నేరాలకు పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.2.50 లక్షలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు.

# కళాకారుల అక్రమ అరెస్టును ఖండించండి

ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు - ప్రవీణ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** నేడు నిరుద్యోగ కళాకారుల చలో రవీంద్రభారతి కార్యక్రమం సందర్భంగా జగద్గిరిగుట్ట వాసులు ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారులు డప్పు రామస్వామి గారిని అలాగే ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రవీణ్ లను అరెస్ట్ చేయడం జరిగినది. కళాకారులను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత కళాకారుల న్యాయమైన డిమాండ్ తీర్చక పోగా వారు ఉద్యమిస్తే వారిపై పోలీస్ చర్యలు తీసుకోవడం హేయమైన చర్య అని విమర్శించారు.కళాలమీద మన్ను కప్పాలని చూస్తే అవి గన్నులు అయి మొలుస్తాయి, గళాలను ఆపాలని చూస్తే అవి గద్దె దించే వరకు మోగుతాయి. తెలంగాణ ఉద్యమంలో కళాకారులు చేసిన త్యాగం మరచిపోయి నేడు ఉద్యోగాల నియామకం కోసం వారు న్యాయంగా పోరాటానికి పిలుపునిస్తే వారి త్యాగాలను మరచి వారిని అరెస్ట్ చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు.ప్రభుత్వం ఎన్నికల పొందు పరిచి కళాకారులకు ఇచిన హామీలను నెరవేర్చలేక ఇలాంటి దుశ్చర్యలకు ప్రభుత్వం పాలుపడుతుంది అని ఎద్దేవా చేశారు.కళాకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే రాబోవు ఎన్నికల్లో కళాకారుల శక్తిని చవిచూడక తప్పదు.

# మేడ్చల్ కలెక్టరేట్ లో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో తోటి రైతులతో పాల్గొన్న రైతు బౌరంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో 30 ఏండ్ల నుండి వ్యవసాయం చేస్తూ ఎన్నోసార్లు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ట్యాంక్ బండ్ నెక్లెస్ రోడ్లో నిర్వహించిన రైతు అవగాహన కిసాన్ మేళాలకు ఎంతోమంది రైతులను తీసుకపోవడం జరిగింది. ఒక రైతుగా బౌరంపేటలోని ఎంతోమంది రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ విత్తనాలు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ పనిముట్లు ప్రభుత్వం ద్వారా వచ్చేటి ఎంతో మంది రైతులకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. కిసాన్ మేళా వాల్ల వ్యవసాయం పట్ల అవగాహన క్రమ పద్ధతి ఎరువుల వాడకం విత్తనాలు మందుల వాడకం గురించి ట్రైనింగ్ సెంటర్ లో కూడా ఎన్నోసార్లు రైతులను తీసుకుపోవడం జరిగింది. ఇలాంటి మేళాలో పాల్గొనడం వల్ల రైతులకు అవగాహనతో పాటు అవసరాలు కూడా విత్తనాలు ఎరువులు మందులు పనిముట్లు ఎక్కడ అందుబాటులో దొరుకుతాయి వీటిని ఎలా సద్వినియోగం చేసుకోవడం వల్ల రైతు దిగుబడి విషయంలో పంట నాణ్యత విషయంలో మెలకువలు పాటించడానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమం బౌరంపేట్ రైతులు పి మాధవరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, బాల నారాయణ, బాల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కంటోన్మెంట్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ నాయకుల పర్యవేక్షణ



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 30.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ తీరును బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, ఎస్ఐఆర్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నందనం దివాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబర్ నర్మదా మల్లికార్జున, కంటోన్మెంట్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఎల్ఏ–2లు, బీఎల్ఓలను సంప్రదించి ఎస్ఐఆర్ ప్రక్రియలో వారికి అందుతున్న సహాయ సహకారాలపై వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన ఓటర్లకు ఫారం–6, 7, 8 అందజేస్తున్నారా లేదా అనే అంశంపై కూడా పరిశీలన చేపట్టారు.సంబంధిత వివరాలపై బీఎల్ఓల నుంచి నివేదిక తీసుకోవాలని నాయకులు సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.కంటోన్మెంట్ నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయి నాయకులు వచ్చి ఎస్ఐఆర్ ప్రక్రియను పర్యవేక్షించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ మహిళా మోర్చా నాయకులు, వార్డు అధ్యక్షులు, బీఎల్ఏ–2లు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారుల తనిఖీలు

దోహా నుండి వచ్చిన ప్రయాణికుడి వద్ద భారీ కొకైన్ పట్టివేత

రూ.24.5 కోట్ల విలువైన 4.9 కిలోల కొకైన్ స్వాధీనం

కొకైన్ తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు భారీ డ్రగ్స్ స్మగ్లింగ్‌ను భగ్నం చేశారు. డిఆర్ఐ అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఖతార్‌లోని దోహా నుండి హైదరాబాద్‌కు వస్తున్న ఓ భారతీయ ప్రయాణికుడు తన లగేజీలో కొకైన్ తరలిస్తున్నాడనే పక్కా సమాచారంతో డిఆర్ఐ అధికారులు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిఘా ఉంచారు.అనుమానిత ప్రయాణికుడిని అడ్డుకుని అతని క్యాబిన్ బ్యాగేజీని తనిఖీ చేయగా, ఏడు 'లింట్ట్ లిండోర్ అసార్టెడ్ ఫిల్డ్ డార్క్ చాక్లెట్ సెలక్షన్' ట్యూబ్‌లు బయటపడ్డాయి. ఒక్కో ట్యూబ్‌పై 387 గ్రాములని ప్యాక్ చేసి ఉన్నా, బరువు అసాధారణంగా ఎక్కువగా ఉండటంతో అధికారులకు అనుమానం వచ్చింది.ట్యూబ్‌లను తెరిచి చూడగా చాక్లెట్ల మధ్య లేత పసుపు రంగులో ఉన్న 207 అండాకారపు క్యాప్సూల్స్ దాచి ఉంచారు. ప్రతి క్యాప్సూల్‌లో తెల్లని పొడి పదార్థం ఉంది.నార్కోటిక్ డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా అది కొకైన్ అని తేలింది. నిందితుడి వద్ద నుండి 4.9 కిలోల కొకైన్ ను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.24.5 కోట్లు ఉంటుందని అధికారులు వచ్చిన వేశారు.

ఎన్డిపిఎస్ చట్టం–1985 కింద సదరు ప్రయాణికుడిని అరెస్ట్ చేసి, కొకైన్‌ను జప్తు చేశారు. ఈ నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే కోణంలో అధికారుల కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# న్యూ భవాని నగర్‌కు రూ.33 లక్షల నిధులు

సీసీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు.

అర్జున్‌రెడ్డి పోరాటానికి ఫలితం



**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ న్యూ భవాని నగర్ కాలనీ అభివృద్ధికి రూ.33 లక్షల నిధులు మంజూరయ్యాయి. కాలనీలో అధ్వానంగా మారిన అంతర్గత రహదారుల సమస్యను పరిష్కరించేందుకు సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులను కేటాయించారు. మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, స్థానిక కాలనీవాసి అర్జున్‌రెడ్డి నిరంతరంగా చేసిన కృషికి ఇది ఫలితమని స్థానికులు పేర్కొన్నారు.కాలనీలో రహదారుల దుస్థితిపై అర్జున్‌రెడ్డి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. కాలనీ అభివృద్ధిపై అర్జున్‌రెడ్డి చూపుతున్న చొరవను గుర్తించిన మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్ ప్రత్యేకంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.33 లక్షల నిధులు మంజూరు చేయించేందుకు చొరవ చూపారు. నిధుల మంజూరుతో కాలనీ రహదారుల సమస్యకు పరిష్కారం లభించనుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ సమస్యలపై నిరంతరం పోరాడుతూ నిధుల సాధనకు కృషి చేసిన అర్జున్‌రెడ్డితో పాటు మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్‌కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ..

హెల్త్ కార్డుల పంపిణీ చేసిన కమిషనర్ వై సుదర్శన్

మున్సిపాలిటీ కార్యాలయంలో లిమ్స్ హాస్పిటల్ ఆరోగ్య శిబిరం




**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి:** స్వచ్ఛత హీ సేవా -- 2026 కార్యక్రమంలో భాగంగా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో "సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిర్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, కమిషనర్ సుదర్శన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికుల కోసం, లిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, మున్సిపల్ కార్మికులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడీ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ హాస్పటల్ యాజమాన్యం, డాక్టర్లు, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రణవ్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 2026 సెప్టెంబర్ 30వ తేదీన గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్,అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవ,నేర నియంత్రణతో పాటు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా,ఆరోగ్యంగా జీవించాలని,తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని ఆకాంక్షించారు.



**పదవీ విరమణ పొందిన అధికారులు:**

1ఎ. ముత్యంరెడ్డి -- డీసీపీ, క్రైమ్స్డఈఓడబ్ల్యూ
2. ఎ. దామోదర్ -- ఎస్ఐ-181, స్పెషల్ బ్రాంచ్
3. పి. బాలరాజ్ -- ఎస్ఐ-1615, మాదాపూర్ పోలీస్ స్టేషన్
4. పి. ఆంజనేయులు -- ఏఆర్ఎస్ఐ-1917, కార్ హెడ్క్వార్టర్స్, సైబరాబాద్,

ఈ సందర్భంగా డీసీపీ శ్రీ.ఎ. ముత్యంరెడ్డి కిఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరపున అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, డీసీపీ కుత్బుల్లాపూర్ ఎన్. కోటి రెడ్డి,ఐపీఎస్, డీసీపీ కూకట్పల్లి రితిరాజ్, ఐపీఎస్,స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్.సుధీంద్ర, మహిళా మరియు శిశు భద్రత విభాగం డీసీపీ సృజన కర్ణం,సైబర్ క్రైమ్ డీసీపీ కె. పుష్ప, డీసీపీ (కార్ హెడ్క్వార్టర్స్) ఏడీసీపీ షమీర్, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి,ఏఓ (అడ్మిన్) వై.వి.ఎస్. జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐహిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్చార్జి ఎస్ఐ జి. మల్లేశంతదితరులు పాల్గొని విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇతర డీసీపీలు,ఏసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# బతుకమ్మ పండుగకు మక్త పెద్ద కుడి చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

సిఎంసి అధికారులకు డిమాండ్ చేసిన బీజేపీ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మక్త మహబూబ్పేట్ 241 డివిజన్ పరిధిలోని మక్త పెద్ద కుడి చెరువు వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని బీజేపీ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ సిఎంసి అధికారులను కోరారు. ఈ మేరకు సిఎంసి మియాపూర్ సర్కిల్--48 డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. చెరువు వద్ద సుందరీకరణ పనులు ఇంకా పూర్తికాని నేపథ్యంలో,బతుకమ్మ పండుగను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగానైనా పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య చర్యలు,విద్యుత్ లైటింగ్, తాగునీటి సౌకర్యం,బతుకమ్మలు ఏర్పాటు చేసుకునేందుకు తగిన స్థలం,మహిళలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని,ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి పండుగ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని గుండె గణేష్ ముదిరాజ్ కోరారు. ముఖ్యంగా చెరువు పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించడం, పారిశుధ్య చర్యలు చేపట్టడం,రాత్రివేళల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు




చేయడం,తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మక్త మహబూబ్పేట్ 241 డివిజన్ అధ్యక్షుడు జాజెరావు శ్రీనివాస్తో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొంచ యాదయ్య ముదిరాజ్, దర్గా శేఖర్, మూర్తి తదితరులు పాల్గొన్నారు. బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా, ప్రశాంతంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా సిఎంసి అధికారులు వెంటనే స్పందించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని గుండె గణేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# వరల్డ్ స్కేట్ గేమ్స్ 2026కు భారత్ తరఫున తెలంగాణ యువ క్రీడాకారుడు భూషణబోయిన రోహిత్ రాజ్

ఏడేళ్లుగా జాతీయస్థాయిలో.. రెండేళ్లుగా తెలంగాణ జట్టు కెప్టెన్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ యువ ఇన్లైన్ హాకీ క్రీడాకారుడు భూషణబోయిన రోహిత్ రాజ్ అరుదైన ఘనత సాధించాడు. గత ఏడేళ్లుగా జాతీయస్థాయి ఇన్లైన్ హాకీ పోటీల్లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్న రోహిత్.. గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్గా వ్యవహరిస్తున్నాడు. అతని ప్రతిభ, నాయకత్వ సామర్థ్యాన్ని గుర్తించిన నేపథ్యంలో 2026 వరల్డ్ స్కేట్ గేమ్స్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కింది. వరల్డ్ స్కేట్ గేమ్స్కు ఎంపిక పరాగ్వేలోని అసున్సియోన్లో అక్టోబర్ 2 నుంచి 18 వరకు జరగనున్న వరల్డ్ స్కేట్ గేమ్స్--2026లో జూనియర్ మెన్ ఇన్లైన్ హాకీ విభాగంలో రోహిత్ రాజ్ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ప్రపంచస్థాయి క్రీడాకారులు పాల్గొనే ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు భారత్ నుంచి ఎంపిక కావడం రోహిత్ క్రీడా జీవితంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఏడేళ్లుగా జాతీయస్థాయిలో..

రోహిత్ రాజ్ గత ఏడేళ్లుగా జాతీయస్థాయి ఇన్లైన్ హాకీ పోటీల్లో పాల్గొంటున్నాడు. తెలంగాణ తరఫున పలు జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తూ తన ప్రతిభను చాటుకున్నాడు. దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీల్లో అనుభవజ్ఞులైన క్రీడాకారులతో పోటీపడుతూ తన ఆటతీరును మెరుగుపరుచుకున్నాడు. నిరంతర సాధన, క్రమశిక్షణ, కఠిన శిక్షణతో ఇన్లైన్ హాకీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. రెండేళ్లుగా రాష్ట్ర జట్టు కెప్టెన్ క్రీడా ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను కూడా ప్రదర్శిస్తున్న రోహిత్ గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్ర ఇన్లైన్ హాకీ జట్టుకు కెప్టెన్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. జట్టు సభ్యులతో సమన్వయం చేసుకుంటూ పోటీల్లో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. కెప్టెన్గా వ్యవహరించిన అనుభవం కూడా భారత జట్టుకు ఎంపిక కావడంలో కీలకంగా నిలిచింది. తెలంగాణ నుంచి ప్రపంచ వేదిక వరకు జాతీయస్థాయిలో ఏడేళ్లుగా సాగిన రోహిత్ క్రీడా ప్రయాణం ఇప్పుడు అంతర్జాతీయ వేదికకు చేరుకుంది. తెలంగాణ నుంచి భారత్ తరఫున వరల్డ్ స్కేట్ గేమ్స్లో పాల్గొనే అవకాశం దక్కించుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. రోహిత్ ఎంపికపై అతని కుటుంబ సభ్యులు, కోచ్లు, సహచర క్రీడాకారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశానికి, తెలంగాణకు మంచి పేరు



తీసుకురావాలని ఆకాంక్షించారు. రోహిత్ సాధించిన ఈ ఘనత తెలంగాణలోని మరింత మంది యువతను ఇన్లైన్ హాకీ, రోలర్ స్పోర్ట్స్ వైపు ఆకర్షిస్తుందని క్రీడా వర్గాలు భావిస్తున్నాయి.

# జోడాంజనేయ స్వామివారిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** సిరిసిల్ల పట్టణ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆగ్రహారం జోడాంజనేయ స్వామివారిని కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలించిన అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆలయ దేవాదాయ అధికారులు



ఆయనను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన

ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

విద్యార్థినులతో ఎమ్మెల్సీ మల్క మాటమంతీ

పాఠశాల్లో అందుతున్న విద్య,వసతులు,బోధన తీరుపై ఆరా

ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకున్న మల్క

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్, ఎల్ ఎం డి ఒ బి. ఎస్సీ. అగ్రికల్చర్ కళాశాల, తిమ్మాపూర్ను తెలంగాణ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా



పాఠశాలలోని విద్యార్థినులతో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య నేరుగా ముచ్చటించారు. విద్యా ప్రమాణాలు, బోధన విధానం, ఉపాధ్యాయుల పనితీరు, హాస్టల్ వసతులు, భోజనం, తాగునీరు, ఆరోగ్యం, క్రీడలు, పాఠ్యేతర కార్యక్రమాలు తదితర అంశాలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల నుంచి వారి చదువులో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్న ఆయన.. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని అన్నారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల విద్యా పురోగతి, బోధనలో ఎదురవుతున్న సవాళ్లు, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందేలా మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని మల్క కొమరయ్య పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలు, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యల కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం గ్రేవ్ యార్డులో హరితహారం

మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ , సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి :** చిలుకానగర్ డివిజన్లోని ముస్లిం (కబరస్థాన్) గ్రేవ్యార్డ్ లో అధ్యక్షులు షేక్ అబు ఆధ్వర్యం లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే బండారి



లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించ వచ్చని తెలిపారు. కబరస్థాన్, గ్రేవ్యార్డ్ పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేలా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం అభినంద నీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు, హరితహారం కార్యక్రమంలో ప్రజలు, స్థానిక నాయకులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# ‘అన్ డూ విత్ జండూ’ క్యాంపెయిన్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి) :** ఆధునిక జీవనశైలిలో జెన్ జి ఎదుర్కొంటున్న మెడ నొప్పి, తలనొప్పి, డూమ్స్క్రోలింగ్ అలసట వంటి సమస్యలను ప్రస్తావిస్తూ ఇమామి లిమిటెడ్కు చెందిన జండు బామ్ ‘అన్ డూ విత్ జండూ’ పేరుతో కొత్త క్యాంపెయిన్ను ప్రారంభించినట్లు ఇమామి లిమిటెడ్ డైరెక్టర్ మోహన్ గోయెంకా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ‘పెయిన్ల్యాండ్’ అనే ఊహాజనిత ప్రపంచం ద్వారా నేటి యువత ఎదుర్కొనే వివిధ ఇబ్బందులను హాస్యభరితంగా




ఈ క్యాంపెయిన్లో చూపించినట్లు చెప్పారు. ట్రీ కమ్యూనికేషన్స్కు చెందిన అబ్బాస్ మిర్జా రూపొందించిన ఈ క్యాంపెయిన్ టీవీ, డిజిటల్, ఓటీటీ, సోషల్ మీడియా వేదికలపై మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఢిల్లీ-ఎన్సీఆర్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రధాన మార్కెట్లలో ప్రచారం కానుందని తెలిపారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పై కీలక సమావేశం

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, ఎన్నికల సన్నద్ధతపై చర్చ

**ఉప్పల్,సెప్టెంబర్ 30,ప్రజాజ్యోతి :** మహబూబ్నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గంలో కీలక సమావేశం నిర్వహించారు. బుధవారం డా. ఏఎస్ రావు నగర్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు



ముఖ్య అంశాలపై నాయకులు, కార్యకర్తలు, బాధ్యులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునే లా అవగాహన కల్పించడం, ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టడం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు. మహబూబ్నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి సంబంధించి న ఓటర్ల జాబితా పునఃసిద్ధం చేసే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యం లో,అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రతి స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, అర్హత కలిగిన ఒక్క పట్టభద్రుడి పేరు కూడా ఓటరు జాబితాలో నమోదు కాకుండా మిగలకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు సమాజంలో ఇతరులతో సమానంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి

రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

తల్లిదండ్రులు ధైర్యంగా తమ పిల్లలను పాఠశాలలకు పంపించి ప్రోత్సహించాలి

రంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు, తల్లిదండ్రుల కోసం సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** దివ్యాంగ విద్యార్థులు సమాజంలో ఇతరులతో సమానంగా ఎదిగేందుకు ప్రభుత్వం వారికి అన్ని రకాల పరికరాలు కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి అన్నారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు సమ్మిళిత విద్య అవగాహన సదస్సు బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్ లో దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం సమ్మిళిత విద్య పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, ప్రత్యేక అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, సౌకర్యాలు మరియు విధానాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులు సమాజంలో ఇతరులతో సమానంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు, ఉపకార వేతనాలు, సహాయ పరికరాలను అందిస్తోందని, వీటిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ**

పాఠశాల స్థాయిలో దివ్యాంగ పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వారి ప్రగతికి అవసరమైన ప్రత్యేక బోధనా పద్ధతులను అమలు చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ధైర్యంగా తమ పిల్లలను పాఠశాలలకు పంపించి ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. అలాగే, దివ్యాంగ విద్యార్థులు తమ రోజువారీ కార్యక్రమాలను సజావుగా నెరవేర్చుకోవడానికి మరియు వారికి అవసరమైన శిక్షణ అందించడానికి గానూ దివ్యాంగ సారథి యాప్ ద్వారా ప్రత్యేక రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టినట్లు



అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఆర్సి నోడల్ ఆఫీసర్ రమేష్, సాజిత ఇవాంజుల్, దివ్యాంగ సారధి ప్రాజెక్టు మేనేజర్ ఒ బృందం, జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ మరియు కోఆర్డినేటర్ బత్తిని వెంకటేష్, స్థానిక మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, స్థానిక బాలుర మరియు బాలికల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, సువర్ణ, జిల్లా రిసోర్స్ పర్సన్లు,ఐఈఆర్పీలు, స్పెషల్ ఎడ్యుకేటర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 న జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేద్దాం

టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న గాంధీ విగ్రహాల వద్ద నిర్వహించ తలపెట్టిన శాంతి యుత నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఈసీఐఎల్ చౌరస్తా సమీపం లోని కాప్రా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమం లో ఉప్పల్, మల్కాజ్గిరి, మేడ్చల్ నియోజకవర్గాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొంటారని తెలిపారు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల, మీడియా సంస్థల సమస్యలు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, గత నాలుగు దశాబ్దాల కాలంగా మీడియా రంగంలో చోటు చేసుకున్న విప్లవాత్మక మైన మార్పులకు తోడు, జర్నలిజం నైతిక విలువలకు సంబంధించిన పలు సూచనలు సిఫార్సులను చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలనే డిమాండ్ మీదకి ఈ నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటుచేయాలన్న తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రజా పాలన మొదలై మూడేళ్ల గడుస్తున్న జర్నలిస్టు ల సంక్షేమం కోసం ఈప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టక పోవడం ఆందోళనకరఓ అన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోక పోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గతంలో ఉన్న హెల్త్ స్కీం లను పునరుద్ధ రించాలని టీయూడబ్ల్యూజే మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్న పట్టించు కోవడంలేదని ఆవేదన చెందారు ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనకే పరిమిత మైనయని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు.



# పీర్జాదిగూడ పదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులుగా శాంసన్ జార్జ్ మేడికొండ నియామకం

**ఉప్పల్,సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:** (మన జ్యోతి బ్యూరో శాంసన్ జార్జ్ )మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ పదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శాంసన్ జార్జ్ మేడికొండ నియామకం. నియామక పత్రం అందజేసిన వజ్రేష్ యాదవ్. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పదవ డివిజన్ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మేడికొండ శాంసన్ జార్జ్ నియమితులయ్యారు,ఈ మేరకు బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ జరిగిన కార్యక్రమంలో శాంసన్ జార్జ్ మేడికొండ నియామక పత్రం అందుకున్నారు.శాంసన్ జార్జు మేడికొండను అభినందించిన వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కావలి చంద్రయ్య ఆయనను అభినందించారు. తనపై నమ్మకంతో ఈ పదవీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు డిసిసి కార్యదర్శి జెలంద్ర రెడ్డి.లీగల్ సెల్ అధ్యక్షులు వి.ప్రభాకర్ రెడ్డి పదవ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్ తోమిదవ డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి.కొల్తూరి సాయి వి.పరమేష్.మాణికుమార్ బోల్లేదు సంతోష్ బిళ్ళనూరు కమలాకర్ మేడికొండ.రావుల చంద్రశేఖర్ లకు రుణపడి ఉంటానని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శాంసన్ జార్జ్ మేడికొండ పీర్జాదిగూడ పదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అభివృద్ధి.కోసం ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యతను నిర్వర్తించాలి పులుపునిచ్చారు.ముఖ్యగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే.ఉందని.అన్నారు. విద్యార్థుల్లో.భారతదేశ భవిష్యత్తు క్రమశిక్షణ సేవాభవం భావం ఉండేలా కష్టా పడతానని సేవభావం పెంపొందాలని ఆకాంక్షించారు పీర్జాదిగూడ పదవ డివిజన్లోని కాలనీలా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి.పరిష్కారం.కోసం.



సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నాపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# శంషాబాద్ లో ఘనంగా ప్రోఆర్క్ 20 వసంతాల వేడుకలు

నూతన ఆవిష్కరణలు, ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యంగా రెండు రోజుల సమ్మేళనం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** డేటా, ఏఐ, మైక్రోసాఫ్ట్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ ద్వారా ఆధునికీకరణ, భద్రత, వృద్ధికి తోడ్పడుతున్న ప్రముఖ విశ్వసనీయ సాంకేతిక భాగస్వామి 'ప్రోఆర్క్' తన 20వ వార్షికోత్సవాన్ని బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దాషాపుర్ లోని సెరీన్ రిసార్ట్స్ ఒ కన్వెన్షన్స్‌లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించింది. ప్రోఆర్క్ సామాజిక బాధ్యత విభాగమైన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, శ్రేయస్సు, సమాజ హితాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన 5కే రన్‌తో ఈ వేడుకలు ముగిశాయి. ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా ఈ రన్‌లో పాల్గొన్నారు. వృత్తిపరమైన ఎదుగుదలతో పాటు ఆరోగ్యం, శ్రేయస్సుకు ఇస్తున్న ప్రాధాన్యతను చాటిచెప్పారు. ఈ వేడుకలు గత రెండు దశాబ్దాలుగా ప్రోఆర్క్ సాధించిన ఘన విజయాలను నెమరువేసుకోవడానికి, సంస్థ నిరంతర విజయానికి కృషి చేస్తున్న ఉద్యోగుల ప్రతిభను గౌరవించుకోవడానికి ఒక చక్కటి వేదికగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రోఆర్క్ సీఈవో సంతోష్ కావేటి మాట్లాడుతూ

ఇరవై ఏళ్ల క్రితం ప్రోఆర్క్ ఒక సాధారణ నమ్మకంతో ప్రారంభమైందన్నారు. సరైన వ్యక్తులు ఒక లక్ష్యం కోసం కలిసి పని చేస్తే సాంకేతికత ఇచ్చే వాగ్దానానికి వ్యాపారంలో అది వాస్తవంగా అందించే ఫలితాలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చగలమని బలంగా నమ్మామన్నారు. క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ, ప్రస్తుత ఏఐ వరకు చోటుచేసుకున్న ప్రతి సాంకేతిక విప్లవంలోనూ ఆ




నమ్మకమే మమ్మల్ని ముందుకు నడిపించిందని తెలిపారు. ఈ మైలురాయి మా ఉద్యోగుల నిబద్ధతకు, క్లయింట్ల నమ్మకానికి, మా ప్రయాణంలో భాగమైన మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలకు దక్కుతుందన్నారు. ప్రస్తుతం ఏఐని కేవలం ప్రయోగ దశ నుంచి ప్రత్యక్ష వినియోగంలోకి తీసుకువస్తున్న తరుణంలో మా లక్ష్యం ఒక్కటేనన్నారు, మరియు అది బలమైన పునాది నిర్మించడం, వ్యాపారాన్ని సురక్షితంగా ఉంచడం, దీర్ఘకాలిక ఫలితాలను అందించడం అన్నారు. ప్రోఆర్క్ ప్రయాణంలో అత్యంత ఉత్తేజకరమైన అధ్యాయం ఇంకా ముందుందన్నారు.

# అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** త్వరలో జరగనున్న హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పార్టీ శ్రేణులంతా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేయాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన పత్రాలను సమర్పించి వారి ఓటు హక్కు నమోదయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. తమ కుటుంబ సభ్యులతో పాటు పరిధిలోని అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌ను గుర్తించి ఓటరు నమోదుకు సహకరించాలని కోరారు.గతంలో హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా సురభి వాణీదేవిని బరిలో నిలిపి పార్టీ విజయం సాధించిందని సమావేశంలో నాయకులు గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు."కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటా" అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని వివరించారు.సమావేశంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు సబిత, అనిల్ కిషోర్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీ ఇద్దరు వక్తుల మృతి

తప్పు మార్గంలో వచ్చి బైక్ ఢీకొనడంతో ఘోర ప్రమాదం.

ఒకరు అక్కడికక్కడే, మృతి చెందగా

మరొకరు ఆస్పత్రిలో మృతి ఆసుపత్రి లో మృతి చెందారు

**షాబాద్, సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ):** షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామ గేట్ వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు జరిగింది.ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా రావడంతో బైకులు ఢీకొని ఈ ప్రమాదం చోటుచేసుకుంది. షాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. అస్సాంకు చెందిన బినయ్ సింగ్ బుధవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో మల్లారెడ్డిగూడ గ్రామం నుంచి తప్పు మార్గంలో ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనంపై వస్తుండగా, సంకేపల్లిగూడ గ్రామ గేట్ వద్ద ఎదురుగా వస్తున్న పల్లె రాజమల్లయ్య ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఆ సమయంలో పల్లె రాజమల్లయ్య షాబాద్ నుంచి తన స్వగ్రామమైన చన్వెల్లికి వెళ్తున్నారు. రెండు బైక్‌లు బలంగా ఢీకొనడంతో ఇద్దరూ తీవ్రంగా గాయలపాలయ్యారు . దీంతో బినయ్ సింగ్ తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన పల్లె రాజమల్లయ్యను కుటుంబ సభ్యులు, స్థానికులు 108 అంబులెన్స్‌లో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి విచారణ కొనసాగిస్తున్నారు.



# మైలార్దేవుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాల వారోత్సవాలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యవంతమైన సమాజమే బలమైన భవిష్యత్తుకు పునాది అనే సందేశంతో రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి లోని దాసర బస్తీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాలవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గర్భిణులు, బాలింతలు, చిన్నారులు మరియు తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం, చిన్న వయస్సులోనే పిల్లలకు సరైన పోషకాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని అంగన్వాడీ సిబ్బంది వివరించారు. కార్యక్రమానికి సూపర్వైజర్లు పద్మజ, కోమల్ ముఖ్య అతిథులుగా హాజరై పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారుల ఎదుగుదలకు కేవలం ఆహారం తీసుకోవడం మాత్రమే కాకుండా సమతుల్యమైన, పోషకాలతో కూడిన ఆహారం అందించడం ఎంతో అవసరమని తెలిపారు. చిన్నారులకు పోషకాహారం తప్పనిసరి పిల్లల శారీరక ఎదుగుదలతో పాటు మెదడు అభివృద్ధికి కూడా పోషకాహారం కీలకమని సిబ్బంది తెలిపారు. ఇంట్లో లభించే పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు వయస్సుకు అనుగుణంగా అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి గర్భిణులు, బాలింతలు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూపర్వైజర్లు సూచించారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పోషకాహారం తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదలపై కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు. బాలింతలు తమకు, తమ శిశువుకు అవసరమైన పోషకాలను అందించేలా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు తల్లి పాల ప్రాధాన్యతను వివరించడంతో పాటు, శిశువుల వయస్సు పెరుగుతున్న కొద్దీ వైద్య, అంగన్వాడీ సిబ్బంది సూచనల మేరకు తగిన అదనపు ఆహారాన్ని అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుమిత్ర, వకుళదేవి, అనిత, సబిత,రత్నసహాయకురాలు సునితతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రక్తదాన సేవలో డా: కురుమేటి నవీన్ కృషి అభినందనీయం

**సోనూసూద్‌తో భారత్ రక్తదాన సేవా మిషన్ అధ్యక్షుడు డా. కురుమేటి నవీన్ భేటీ**

**రెండు తెలుగు రాష్ట్రాల్లో రక్తదాతలను ఏకం చేసే లక్ష్యానికి సోనూసూద్ ప్రశంసలు**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి)** ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడమే లక్ష్యంగా భారత్ రక్తదాన సేవా మిషన్ అసోసియేషన్ ద్వారా డా. కురుమేటి నవీన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు, సామాజిక సేవకుడు సోనూసూద్ ప్రశంసించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ముంబైలో సోనూసూద్‌ను అసోసియేషన్ అధ్యక్షుడు డా. కురుమేటి నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన, సామాజిక సేవా కార్యక్రమాలను ఆయనకు వివరించారు. రక్తం అవసరమైన వారికి అత్యవసర సమయాల్లో సకాలంలో అందించడంతో పాటు, రక్తదాతలు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నట్లు కురుమేటి నవీన్ వివరించారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రక్తదాన సేవలను మరింత విస్తృతం చేసేందుకు చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణను సోనూసూద్ దృష్టికి తీసుకెళ్లారు. రక్తదాన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిని సోనూసూద్ అభినందించినట్లు తెలిపారు.

**రక్తదాతల సమన్వయానికి ప్రత్యేక కార్యాచరణ**

రెండు తెలుగు రాష్ట్రాల్లోని రక్తదాతలందరినీ సమన్వయం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేలా సమగ్ర సేవా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నది తమ ప్రధాన లక్ష్యమని డా. కురుమేటి నవీన్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా త్వరలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమానికి సోనూసూద్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. రక్తదాన సేవలతో పాటు వివిధ సామాజిక కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు వెల్లడించారు.

**సేవా కార్యక్రమాలకు సోనూసూద్ అభినందనలు**

నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలనే సంకల్పంతో రక్తదాన సేవా మిషన్ చేస్తున్న కృషిపై సోనూసూద్ సానుకూలంగా స్పందించి అభినందనలు తెలిపినట్లు




అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. రక్తదానం అనేది ఎంతోమంది ప్రాణాలను కాపాడే మహత్తర సేవ అని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని నవీన్ కుమార్ తెలిపారు. రక్తదాతలను ఏకం చేసి, రక్తం అవసరమైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సహాయం అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# కోటి ముప్పై లక్షల అంచనా వ్యయం తో అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి :ఉమ్మడి బీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్లో స్కూటీ 30 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం పలు కాలనీల్లో కోటి ముప్పై లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉమ్మడి మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరో ముందడుగు వేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్నపూర్ణ కాలనీ అమ్మవారి చౌరస్తా, నరసింహ నగర్ మదర్ మీరా హై స్కూల్ సమీపంలో, ఓల్డ్ మీర్పేట్ దర్గా సమీపంలో, ఎన్టీఆర్ నగర్ అమ్మవారి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే



శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తూ, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషిపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, వాసు చారి, మధు ముదిరాజ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, జయపాల్, బీరప్ప, కృష్ణ యాదవ్, శేఖర్ గౌడ్, కిట్టు, అరుణ్, శ్రీకాంత్, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విస్తృతంగా నిర్వహించాలి:

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** 2027 మార్చిలో జరగనున్న మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గాల వారిగా చేపడుతున్న పట్టభద్రుల అవగాహన సమావేశాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ సర్కిల్ గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహబూబ్ నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదలైందని, నవంబర్ 1, 2023 లోపు గ్రాడ్యుయేషన్ పూర్తయిన పట్టభద్రులు ఈ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, మన డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో గల పట్టభద్రులను గుర్తించి వెంటనే ఓటరు నమోదు చేయించాలన్నారు. గతంలో ఓటు వేసిన వారు కూడా మరోమారు ఓటును నమోదు చేసుకోవాలి. ఎందుకంటే గత ఎన్నికల్లోని ఓటరు జాబితా పూర్తిగా రద్దవుతుందని, నూతనంగా ఓటరు నమోదు చేసుకున్న వారితో కలిపి నూతన ఓటరు జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేస్తుంది. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, వార్డు, బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రాడ్యుయేట్ ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హత కలిగిన




ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి ప్రధాన నియమాలు భారత పౌరుడు అయి ఉండాలి సంబంధిత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో సాధారణ నివాసి (ఆర్డినేరిలీ రెసిడెంట్స్ ) అయి ఉండాలి. క్వాలిఫైయింగ్ తేదీకి కనీసం 3 సంవత్సరాల ముందు భారతదేశంలోని గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.
పేరు నమోదు కోసం ఫారం -18 దరఖాస్తు చేయాలి.
మీరు ఇప్పటికే సాధారణ అసెంబ్లీ ఓటరుగా ఉన్నా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు కోసం ఫారం-18 ద్వారా ప్రత్యేకంగా గ్రాడ్యుయేట్ కానిస్టిట్యుయెన్సి ఎలెక్టోరల్ రోల్ లో నమోదు కావాలి. ఫామ్-18లో మీ అసెంబ్లీ ఓటు వివరాలు కూడా అడుగుతారు. మీరు పరీక్ష పాస్ అయినట్లు స్పష్టంగా ఉండాలి. ఒరిజినల్ లేదా నిబంధనల ప్రకారం అతెంటికేటెడ్ కాపీ జత చేయాలి. ఫారం-18లో ఇటీవల తీసుకున్న పాస్ పోర్టు సైజ్ కలర్ ఫోటోగ్రాఫ్ కోసం ప్రత్యేక స్థలం ఉంటుంది. ఫారం -18 లో ఈ ఫోటోను జత చేయాలని పేర్కొంది. ఇప్పటికే అసెంబ్లీ ఓటర్ గా ఉంటే ఎపిక్/ఓటరు వివరాలు కావాలి ఫామ్ ఎయిట్ అప్లై చేయటానికి చివర తేదీ 6 నవంబర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ సహకారంతో తాళ్లపల్లి గ్రామం అభివృద్ధి

**పాల్గొన్న ఎమ్మెల్యే కాల యాదయ్య గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిలి**

షాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి ) షాబాద్ మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో అమెజాన్ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

**నూతనంగా అభివృద్ధి చేసిన మౌలిక వసతులను ప్రారంభించారు.**

విద్యార్థులకు మెరుగైన వాతావరణం, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు అమెజాన్ సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా అభినందించారు. ఎమ్మెల్యే యాదయ్య, మధుసూదన్ రెడ్డి, మాట్లాడుతూ....
గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి అమెజాన్ వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో రిజినాల్ మన్నగర్ గాయత్రి, మన్నగెర్స్ కార్లన్ జాకెసన్ ,జోయేన్ అవినాష్ ,తాతజీ టి జి ఐ ఐ సి జిఎం జ్యోతి,సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుద్దిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, ఎంఈఓ లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ స్వాతి మాణిక్యం, సర్పంచులు ,అమెజాన్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్తులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయం

**కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ**

**అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు ఘన సన్మానం**

**చేవెళ్ల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కౌన్సిలర్ కరికె మీనాక్షి సత్యనారాయణ అన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బుధవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డు



అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. పౌష్టికాహారం అందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలోనూ వారి పాత్ర కీలకమన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో ముందుండే సిబ్బంది సేవలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లోనూ అంకితభావంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థిక చేయూత.. ఎల్ఓసీలు అందించిన ఎమ్మెల్యే

**అల్వాల్ సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి )** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందుతున్న మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ (సి మ్ ర్ ఫ్ ) ద్వారా మంజూరైన మొత్తం రూ. 4.25 లక్షల విలువైన ఎల్ఓసీ పత్రాలను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి



రాజశేఖర్ రెడ్డి బుధవారం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వినాయక్‌నగర్ డివిజన్ దినకర్‌నగర్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ. 2.25 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. అదేవిధంగా నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన జోసెఫ్ క్రిస్టఫర్ వైద్య చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు మంజూరైన ఎల్ఓసీ పత్రాలను ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. వైద్య ఖర్చులను భరించలేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జయప్రకాశ్ నారాయణ, జోసెఫ్ క్రిస్టఫర్‌లు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితం గడపాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, సాయి గౌడ్, శివ గౌడ్, విజయ రెడ్డి, శంకర్రావు, అనిల్, రాజేష్ గౌడ్, సుమన్ గౌడ్, బద్దం హేమంత్ రెడ్డి, చందు, గోపాల్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో గ్రామసభ.. సామాజిక ఆడిట్ పై అవగాహన





**తలకొండపల్లి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సభలో ఉపాధి హామీ పథకం అమలు, 15వ విడత సామాజిక ఆడిట్ పై కూలంకషంగా చర్చించారు. రైతుల పొలాల్లో కంపోస్టు గుంతలు, ఇంకుడు గుంతల తవ్వకం, ఉపాధి హామీ వేతనాల చెల్లింపు సకాలంలో జరుగుతుందా లేదా అనే అంశాలను అధికారులు ఆరా తీశారు. 15వ విడత సామాజిక ఆడిట్ విధివిధానాలపై డీఆర్పీ రమేష్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు తవ్వడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని, వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవచ్చని డీఆర్పీ రమేష్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో జాబ్ కార్డులు ఉన్న ప్రతి కూలీకి పనులు కల్పించాలని, ఎవరికీ పని నిరాకరించకూడదని సర్పంచ్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, సెక్రటరీ రవీందర్, వార్డు సభ్యులు మిద్దెల భార్గవి, సప్పిడి సునీత, దొరుబాయి లాలమ్మజంగయ్య, కటికెల మధు యాదవ్, తిక్కల జంగయ్య, కాకి రాము, పబ్బ రమేష్, డీఆర్పీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కాకి నరసింహ, తానయ్య, మాజీ ఎంపీటీసీ కటికెల యాదయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు చిన్న హరి మోహన్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ జానయ్య, మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, గ్రామ మత్స్యకార సొసైటీ సంఘం ప్రధాన కార్యదర్శి చిలకం శేఖర్, డైరెక్టర్ తిక్కల మహేష్, బిఎల్ఓ మద్ది కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు మజీద్, షర్ఫుద్దీన్, కృష్ణారెడ్డి, పాండు రెడ్డి, యువ నాయకులు రొయ్యల రమేష్, మహేష్, శ్రీశైలం, శశికిరణ్, చింటూ, శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లోని ఐసిఎఆర్ - నార్మ్ లో హిందీ రాజభాషా పక్షోత్సవం ఘనంగా ముగిసింది

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి రాజేంద్రనగర్ లోని** ఐసిఎఆర్ - జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ అకాడమీలో రాజభాషా పర్వాన్ని 14 నుండి 28 సెప్టెంబర్, 2026 వరకు ఎంతో ఉత్సాహంగా మరియు ఉల్లాసంగా నిర్వహించారు. 14 సెప్టెంబర్ 2024న సంస్థ డైరెక్టర్ డా. రామన్ మీనాక్షి సుందరం అకాడమీ అధ్యాపక సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులకు హిందీని ఆచరణాత్మకంగా ఉపయోగించాలని సూచించారు. అలాగే విద్యార్థులు హిందీతో పాటు దక్షిణాది భాషలపై కూడా అవగాహన కలిగి ఉండాలని మార్గదర్శనం చేసి, అకాడమీలో భాషను ఎల్లప్పుడూ ఆచరణాత్మకంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ దిశగా రాజభాషను కొత్త రూపంలో అభివృద్ధి చేయడానికి పరిపాలన, ఆర్థిక మరియు సాంకేతిక అధికారులు, ఉద్యోగుల కోసం లేఖా రచన మరియు వ్యాఖ్యలు, వ్యాసరచన, కేవలం ఒక నిమిషం, గానం మరియు అంత్యాక్షరి పోటీలు నిర్వహించారు. మేనేజ్మెంట్ విద్యార్థుల కోసం వాదవివాదం మరియు గాన పోటీలు నిర్వహించారు. శాస్త్రవేత్తల సమాజం కోసం ప్రత్యేకంగా శాస్త్రీయ సారాంశ రచన మరియు ప్రదర్శన (హిందీలో) నిర్వహించబడింది. ఇందులో పలువురు శాస్త్రవేత్తలు తమ పరిశోధనా పత్రాలను ఎంతో సరళంగా మరియు





ప్రభావవంతంగా హిందీలో సమర్పించారు. డా. రామన్ మీనాక్షి సుందరం, డైరెక్టర్ పోటీల విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొ. ఋషభేవ్ శర్మ, సలహాదారు (హిందీ), దూరవిద్యా డైరెక్టరేట్, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, పాల్గొని ప్రసంగించారు. బహుభాషా సమాజంలో రాజభాష ప్రాముఖ్యతను వివరించడంతో పాటు ఇతర భాషా విధానాన్ని వివరించారు. అలాగే అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాకారం చేయడానికి ఈ-పాలన, కృత్రిమ మేధస్సు మరియు జ్ఞాన-ఆర్థిక వ్యవస్థ వంటి కొత్త రంగాల్లో హిందీని స్వీకరించడం ద్వారానే దానిని శక్తి భాషగా మార్చవచ్చని అన్నారు. డైరెక్టర్ డా. రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ భారతదేశం విశాలమైన, బహుభాషా, సుసంపన్నమైన దేశమని, ఇక్కడి నుంచి మన భారతీయులు దేశ విదేశాల్లో ఉన్నత పదవుల్లో అలంకరిస్తున్నారని, వారి గురించి మనం గర్విస్తున్నామని అన్నారు. దేశ సంప్రదింపుల భాషగా ఉన్న సరళమైన హిందీని అందరూ నేర్చుకోవాలని ఆయన ప్రోత్సహించారు. వివిధ భాషల జ్ఞానాన్ని సంపాదించడం ద్వారా ప్రతి ఒక్కరి వ్యక్తిత్వం వికసిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సంస్థ సంయుక్త డైరెక్టర్ డా. గోపాల్ లాల్, కార్యాలయ ఫైళ్లలో సాధ్యమైనంత ఎక్కువగా హిందీలో పని చేయాలని సూచించారు. ముగింపు కార్యక్రమం డా. సంజీవ్ కుమార్, ఇన్చార్జి అధికారి (రాజభాషా) కృతజ్ఞతలతో ముగిసింది. ఆయన హిందీ పక్షోత్సవ నివేదికను సమర్పించారు.

# ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం
ప్రపంచ చిత్రపటంలో అగ్రగామిగా ఫ్యూచర్ సిటీ
నగరాన్ని తలదన్నేలా అభివృద్ధిలో తీర్చిదిద్దుతా
సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చే బాధ్యత అధికారులదే
గత సమావేశాల అనంతర కార్యక్రమాలపై ఆరా
గ్రామాల్లో బెల్టు షాపుల బంద్ కు తీర్మానాలు హర్షనీయం
అభివృద్ధికి అవసరమయ్యే నిధుల బాధ్యత తనదే
పనులకై వచ్చే ప్రజల్ని ఆఫీసుల చుట్టూ తిప్పుకోవద్దు



**యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ప్రజల వద్దకే ప్రజా పాలన చేరాలని ఈ క్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం 45 రోజులకు ఒకసారి మండల స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. మొదట గత సమావేశం అనంతరం చేపట్టిన కార్యక్రమాలు, పథకాల అమలు తీరును ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ పనులు పెండింగ్లో ఉంచకూడదని అధికారుల్ని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు అందేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నందివనపర్తిలో పీహెచ్సీని తక్షణమే ప్రారంభించాలన్నారు. అభివృద్ధికి అవసరమయ్యే నిధుల బాధ్యత తనదేనని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చే బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. పనుల కోసం వచ్చే ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని ఆదేశించారు. అధికారుల ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇతర పథకాల అమలులోనూ రాజకీయాలకతీతంగా పేదలను గుర్తించి, అర్హులైన వారందరికీ అందించాలన్నారు. అభివృద్ధికి అవసరమైన నిధులు చేకూర్చే బాధ్యత తనదే అన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు బెల్టు షాపుల నియంత్రణ కోసం తీర్మానాలు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. మండలాన్ని రాష్ట్రంలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలనే సంకల్పానికి అధికారులు ప్రజాప్రతినిధులు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గత పది ఏళ్లలో విధ్వంసం జరిగిందని విధ్వంసం దాటి రెండేళ్లుగా అభివృద్ధిలోకి వచ్చామన్నారు. ఈ ప్రాంతంలో విషపూరిత ఫార్మసిటిని రద్దు చేసి అడగగానే ఫ్యూచర్ సిటీనీ ఆమోదించిన సీఎంకు కృతజ్ఞతలు చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని తలదన్నేలా ఫ్యూచర్ సిటీతో సమస్యలు లేని ప్రాంతంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రపంచ చిత్రపటంలో మండలం భవిష్యత్తులో అగ్రగామిగా నిలవబోతుందన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో రాధారాణి, తహసిల్దార్ అయ్యప్ప, ఆయా గ్రామాల సర్పంచులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఎంయూ 2.0 ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలి

**ఎంఎంసీ పరిధిలో సుస్థిర వ్యర్థ నిర్వహణకు పలు కీలక నిర్ణయాలు**

**కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్**



**ఉప్పల్,సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి** :మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎస్బిఎంయూ 2.0 ప్రాజెక్టుల పురోగతిపై ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఎస్‌బీఎంయూ 2.0 కింద చేపడుతున్న ప్రాజెక్టుల అమలు తీరును, పెండింగ్ పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ప్రాజెక్టుల అమలును క్షేత్రస్థాయి లో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత కాలపరిమితిలో అన్ని పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గేటెడ్ కమ్యూనిటీ ల్లో ఏరోబిన్ కంపోస్టర్ల ఏర్పాటు ఎంఎంసీ పరిధిలోని అన్ని గేటెడ్ కమ్యూనిటీలలో తడి వ్యర్థాలను అక్కడికక్కడే శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే విధంగా ఏరోబిన్ కంపోస్టర్లను ఏర్పాటు చేయించాలని కమిషనర్ ఆదేశించారు. వ్యర్థాలను మూలస్థాయిలోనే ప్రాసెస్ చేయడం ద్వారా రవాణా భారాన్ని తగ్గించడంతో పాటు సేంద్రియ వ్యర్థాలను కంపోస్టుగా మార్చే విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. బల్క్ వేస్ట్ జనరేటర్లకు బయోగ్యాస్ ప్లాంట్ల ప్రోత్సాహం ఎంఎంసీ పరిధిలోని బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించి నమోదు చేయాలని, వారు ఉత్పత్తి చేస్తున్న తడి వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించు కునేలా తమ ప్రాంగణాల్లో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. వ్యర్థాలను కేవలం తరలించడం కాకుండా వాటిని వనరులుగా మార్చే విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రైవేట్ హాస్టళ్లలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు ప్రైవేట్ హాస్టళ్లలో ఉత్పత్తి అవుతున్న అధిక పరిమాణంలోని సేంద్రియ వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించేందుకు, సంబంధిత హాస్టళ్లలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన అవగాహన కల్పించడంతో పాటు సంబంధిత నిర్వాహకులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కొబ్బరి బొండాల వ్యర్థాలకు విలువ ఆధారిత వినియోగం ఎంఎంసీ పరిధిలోని మిగిలిన కొబ్బరి బొండాల వ్యాపారస్తుల ను కోయిర్ పరిశ్రమలతో అనుసంధానం చేయాలని కమిషనర్ సూచించారు. కొబ్బరి బొండాల నుంచి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడేయకుండా, వాటిని కోయిర్ పరిశ్రమల్లో ఉపయోగించుకునేలా సరైన సేకరణ, రవాణా అనుసంధాన వ్యవస్థను రూపొందించాలని తెలిపారు.పూల వ్యర్థాలతో పర్యావరణహిత ఉత్పత్తుల తయారీకి మహిళలకు శిక్షణ పూల వ్యర్థాలను విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చే ప్రక్రియలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను భాగస్వామ్యం చేయాలని కమిషనర్ సూచించారు. పూల వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి ధూప్ స్టిక్స్, అగరుబత్తీలు వంటి పర్యావరణహిత ఉత్పత్తుల తయారీలో శిక్షణ



అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పూల వ్యర్థాల నిర్వహణతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే లా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని తెలిపారు. వ్యర్థాలను వనరులుగా మార్చే దిశగా చర్యలువ్యర్థాల ఉత్పత్తి స్థాయి నుంచే వాటిని వేరు చేసి, సాధ్యమైనంత వరకు స్థానికంగానే ప్రాసెస్ చేసి, పునర్వినియోగ విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి వినియోగించే విధానాన్ని ఎంఎంసీ మరింతగా ప్రోత్సహిస్తుందని కమిషనర్ తెలిపారు. స్వచ్ఛమైన, పర్యావరణహితమైన మరియు సుస్థిర మల్కాజిగిరి నిర్మాణానికి ఎస్‌బీఎంయూ 2.0 ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (హెల్త్ ‌& శానిటేషన్), చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఎస్‌బీఎం -పీఐయూ బృందం రామ్‌కీ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# సహకార సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలి

పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి
సీఈఓ నాగరాజు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం
మాల్ లో పిఎసిఎస్ భవన నిర్మాణానికి సన్నాహకాలు
త్వరలోనే భూమి పూజ చేయనున్న ఎమ్మెల్యే రంగారెడ్డి



**యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** రైతుల సంక్షేమమే ప్రధానంగా సహకార సంఘం సేవలు కొనసాగుతున్నాయని పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ లో సీఈఓ నాగరాజు ఆధ్వర్యంలో సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందు సీఈఓ నాగరాజు వార్షిక నివేదికను చదివి వినిపించారు. సహకార సంఘం ద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. అనంతరం సహకార సంఘంలో రుణాలు పొందిన రైతులంతా సకాలంలో చెల్లించాలని కోరారు. ఇప్పటికీ 1349 మంది రైతులు దీర్ఘకాలిక రుణాలు రూ. 26.88 కోట్లు, రుణాలు ఇచ్చామని మరో 1180 మంది రైతులకు స్వల్పకాలిక రుణాలు రూ. 12.56 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. 50 శాతం లోన్లు రికవరీ అయితే కొత్త రుణాలు మంజూరు అయ్యే అవకాశం ఉందని అన్నారు. అయితే వీటిలో 35 శాతం మాత్రమే రికవరీ అయ్యాయని చెప్పారు. సకాలంలో రుణాలు చెల్లించి సంఘమాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. త్వరలోనే మాల్ లో నూతన సహకార సంఘ భవన నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి భూమి పూజ చేయనున్నారని చెప్పారు. సేవా కార్యకలాపాల కోసం ఈ భవనాన్ని ఆరు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. పిఎసిఎస్ జిల్లా స్థాయి అధికారి మనోజ్, వైస్ చైర్మన్ యాదయ్య, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, కొండ మధుకర్ రెడ్డి, గౌరిగే ఐలయ్య, అంబోజు లక్ష్మయ్య, కొండాపురం కలమ్మ, కంబాలపల్లి మల్లారెడ్డి, మద్దెల శశికళ, సర్పంచ్ దేరంగుల శంకర్, సీఈవో నాగరాజు, రైతులు, సహకార సంఘం బ్యాంక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్‌లో పోలీసుల వాహన తనిఖీలు

రోడ్డు భద్రతపై అవగాహన.. హెల్మెట్ తప్పనిసరి
వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ ఐ చెన్నారెడ్డి



**షాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి )** షాబాద్‌లో ఎస్సై చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం హెల్మెట్ ధరించని వాహనదారులు, డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు వాహనాల పత్రాలను తనిఖీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఎస్సై చెన్నారెడ్డి సూచించారు.

**డ్రైవింగ్‌లో ఫోన్ మాట్లాడటం ప్రమాదకరం**

వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం డ్రైవర్ దృష్టిని రహదారి నుంచి మరల్చి ప్రమాదాలకు దారితీస్తుంది. ఒక్క క్షణం నిర్లక్ష్యం కూడా ప్రాణాల మీదకు తెచ్చే అవకాశం ఉంది.

**యూటర్న్ సమయంలో ఇండికేటర్ తప్పనిసరి**

యూటర్న్ తీసుకునే ముందు తప్పనిసరిగా ఇండికేటర్ వేయాలి. ముందుగానే ఇండికేటర్ వేయడం ద్వారా వెనుక, ఎదురుగా వచ్చే వాహనదారులకు మీ దిశ మార్పు గురించి స్పష్టమైన సంకేతం ఇవ్వాలి.ఇండికేటర్ లేకుండా అకస్మాత్తుగా యూటర్న్ తీసుకోవడం ప్రమాదాలకు దారితీస్తుంది. వేగాన్ని తగ్గించి, చుట్టుపక్కల వాహనాలను గమనించిన తర్వాతే యూటర్న్ తీసుకోవాలి.

**మద్యం సేవించి వాహనం నడపవద్దు**

మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం ప్రాణాలకు ప్రమాదం.
మద్యం సేవించినప్పుడు వాహనంపై నియంత్రణ తగ్గి, నిర్ణయ సామర్థ్యం దెబ్బతింటుంది. దీంతో ప్రమాదాల ముప్పు పెరుగుతుంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ అధ్యక్షురాలు దుర్గ ఆరా



**దూలపల్లి, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి** దూలపల్లి డివిజన్ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు బూర్గుబావి దుర్గ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణకు గురైన దరఖాస్తుల వివరాలపై బీఎల్ఓలు, బీఎల్ఏలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రిజెక్ట్ అయిన ఎస్ఐఆర్ ఫారాల సంఖ్య, వాటి తిరస్కరణకు గల కారణాలు, అర్హులైన ఓటర్ల దరఖాస్తుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయనే అంశాలపై ఆమె వివరాలు సేకరించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని బీఎల్ఓలు, బీఎల్ఏలకు సూచించారు. ఓటర్లకు సంబంధించిన దరఖాస్తుల విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని దుర్గ తెలిపారు.

# ఎక్సైజ్ శాఖపై అవినీతి ఆరోపణలు తగదు

**ఉద్యోగుల మనోభావాలు దెబ్బతింటున్నాయి..**

**బదిలీల్లో అక్రమాలు, అవినీతి జరగలేదు..**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** జేఏసీల ముసుగులో కొంతమంది ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను ,వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని,మంత్రులకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం, ఐఏఎస్ అధికారులను టార్గెట్ చేయడం, ఏసిబికి ఫిర్యాదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని,ఇలాంటి బెదిరింపులను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు,ఏలూరి శ్రీనివాస్‌రావు అన్నారు.బుధవారం టీఎన్జీవో భవన్లో ఎక్సైజ్ యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు.కొందరు ఎక్సైజ్ శాఖపై, ఆ శాఖలో పనిచేసే అధికారులపై కొందరు అవినీతి ఆరోపణలు చేస్తున్నారని తాము వారి మాదిరిగా మాట్లాడలేమని టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు, ఏలూరి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు.ఎక్సైజ్ శాఖ యూనిఫాం సర్వీసులో ఉందని,ఈ శాఖలో పనిచేసే వారు క్రమ శిక్షణతో పనిచేస్తారని అలాంటి వారిపై కొందరు బయటివ్యక్తులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని దానివల్ల ఆ శాఖలో పనిచేసే ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తింటున్నాయని, రాజకీయ నాయకుల మాదిరిగా, ట్రేడ్ యూనియన్ లీడర్ల మాదిరిగా తాము మాట్లాడలేమని టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు, ఏలూరి శ్రీనివాస్ తెలిపారు. ఎక్సైజ్ శాఖలో జరిగిన బదిలీలు, పదోన్నతులపై కొందరు వరుసగా సోషల్‌మీడియాలో పెడుతున్న వీడియో, పోస్టులపై టిజిఓ ఎక్సైజ్ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది.టిజిఓ ఎక్సైజ్ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ నాంపల్లిలోని టిజిఓ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం మాట్లాడారు.ఈ సమావేశంలో టిజిఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ఎంబి కృష్ణయాదవ్, గండూరి వెంకట్, రామారావు, శిరీష, వినోద్, భీంసింగ్, టిజిఓ ఎక్సైజ్ శాఖ అధికారులు చంద్రశేఖర్, విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం తగదు ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పదేళ్ల నుంచి ఎక్సైజ్ శాఖలో బదిలీలు లేవని, 2024, 2026 సాధారణ బదిలీల్లోనూ ఎక్సైజ్ శాఖలో బదిలీలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని అయినా ప్రభుత్వంతో చర్చించి బదిలీలు, పదోన్నతులు ఇప్పించామని ప్రస్తుతం జరిగిన బదిలీల్లో ఎలాంటి అక్రమాలు, అవినీతి జరగలేదని, ఒకవేళ జరిగినా విజిలెన్స్‌తో పాటు ప్రభుత్వం ఈ వ్యవహారంపై విచారణ జరుపుతుందని, ఈ అంశంపై బయటి వ్యక్తులు ఎలాంటి సంబంధం లేదని అయినా వారు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేయడం తగదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కొన్ని జేఏసీల ముసుగులో కొంతమంది ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం, బెదిరించడం సరికాదన్నారు. మంత్రులకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం, ఐఏఎస్ అధికారులను టార్గెట్ చేయడం, ఏసిబికి ఫిర్యాదు చేస్తామని బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు.ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను విమర్శించడాన్ని గెజిటెడ్ ఉద్యోగుల సంఘం తరపు ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగుల కోసమే కాదు,రాజకీయ నాయకులు, ప్రైవేటు జెఏసిలు,సంఘాలపై కూడా ఎసిబి నజర్ ఉండాలని ఆయన సూచించారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్‌పై పని కట్టుకొని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని లక్ష్మణ్ గౌడ్ ఎక్సైజ్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ అన్నారు. ఎక్సైజ్ శాఖ కమిషనర్ మీద కొందరు పని కట్టుకొని దుష్ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నామని లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే అతిపెద్ద శాఖలో ఎక్సైజ్ శాఖ ఒకటని, యూనిఫాం సర్వీసులకు అన్ని శాఖలతో పాటు బదిలీలు ఉండవని, ఎక్సైజ్ శాఖలో బదిలీలు లేక ఉద్యోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతుంటే ఎక్సైజ్ కమిషనర్ మీద తాము ఒత్తిడి తెచ్చి బదిలీలు చేయించామని ఆయన తెలిపారు. ఎక్సైజ్ శాఖ బదిలీల్లో అవినీతి జరిగిందని కమిషనర్ అక్రమాలకు పాల్పడ్డారని బయటి వ్యక్తులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖలో జరిగిన కొన్ని సంఘటనలపై కమిషనర్ చర్యలు తీసుకోలేదని బయటి వ్యక్తులు ఆరోపణలు చేయడం తగదని ఆయన తెలిపారు.




# లట్టుపల్లి నరహరి రెడ్డి సేవలు చిరస్మరణీయం

**కల్వకుర్తిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** నరహరి రెడ్డి సేవలు చిరస్మరణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి అన్నారు.ఆమనగల్లు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ పంచాయతీ సమితి అధ్యక్షుడు,పడకల్ మాజీ సర్పంచ్ లట్టుపల్లి నరహరి రెడ్డి సంస్మరణ కార్యక్రమాన్ని బుధవారం హైదరాబాద్ చంపాపేట్ లోని సామ నర్సింహారెడ్డి గార్డెన్స్ లో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో నిర్వహించారు.ఈ దశదినకర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రాంరెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు.నరహరి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయనతో తమకున్న అనుబంధాన్ని,ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నరహరి రెడ్డి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు.పదవులు శాశ్వతం కాకపోయినా ప్రజల కోసం చేసిన సేవలు,మంచి పనులు మాత్రం ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.ఆయన ఆశయాలను,సేవా స్ఫూర్తిని నేటి తరం ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ,తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ డోకురు సునీత ప్రభాకర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ గట్టు కేశవరెడ్డి,ఆమనగల్లు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,మాజీ సర్పంచ్ కాడెమోని శ్రీశైలం,నాయకులు లక్ష్మీనారాయణ, అమృతలింగం,డోకురు ప్రభాకర్ రెడ్డి,రఘుపతి,జగ్గారెడ్డి తదితరులు పాల్గొని నరహరి రెడ్డికి నివాళులర్పించారు.



# మొయినాబాద్ మున్సిపాలిటీ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మున్సిపల్ అధికారులు

**అక్రమ నిర్మాణంపై చర్యలు నిలిపివేసేందుకు రూ.75 వేలు డిమాండ్**

**సీనియర్ అసిస్టెంట్ ద్వారా నగదు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ**

**టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి**

**ఏసీబీ వలలో సీనియర్ అసిస్టెంట్ ఎలమోని సుదర్శన్**

**మొయినాబాద్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి, సీనియర్ అసిస్టెంట్ ఎలమోని సుదర్శన్ ఏసీబీకి చిక్కారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ సిటీ రేంజ్--2 డీఎస్పీ గంగసాని శ్రీధర్ బృందం బుధవారం పక్కా ప్రణాళికతో వలపన్ని సుదర్శన్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బాధితుడు చేపడుతున్న నిర్మాణంపై నోటీసులు, ఇతర చర్యలు తీసుకోకుండా ఉండేందుకు టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి రూ.75 వేలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ ద్వారా తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో అధికారులు ముందస్తు నిఘా ఏర్పాటు చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలో సుదర్శన్ బాధితుడి నుంచి రూ.75 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు వెల్లడించారు. అతని వద్ద నుంచి రూ.75 వేల లంచం నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి, సీనియర్ అసిస్టెంట్ ఎలమోని సుదర్శన్‌పై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని నాంపల్లిలోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు తెలిపారు.లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు ప్రభుత్వ అధికారి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.





# అదృశ్యమైన యువకుని మృతదేహం చందనవెల్లి చెరువుతో లభ్యం

**షాబాద్ సెప్టెంబర్ 30 ( ప్రజాజ్యోతి )** అదృశ్యమైన యువకుడి మృతదేహం చందనవెల్లి చెరువులో లభ్యమైనట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... షాబాద్ మండలం రేగడిదోస్వాడ గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్(22) గత వారం రోజులుగా కనిపించకుండా పోవడంలో కుటుంబ సభ్యులు షాబాద్ పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. వారు బంధువుల వద్ద స్నేహితుల వద్ద ఎంత వెతికినా అతని ఆచూకీ దొరకలేదు. బుధవారం షాబాద్ మండలం చందనవెల్లి చెరువులో యువకుని మృతదేహం తేలిన సంఘటన తెలుసుకొని అక్కడికి వెళ్లి చూడగా మృతి చెందిన యువకుడు షాబాద్ మండలం తేవడిదోస్వాడ గ్రామానికి చెందిన చాకలి శ్రీకాంత్గా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు చెరువులో ద్రుతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుగుతున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శ్రీకాంత్ చెరువులోకి ఎలా వెళ్లాడు. ప్రమాదవశాత్తు మృతి చెందాడా లేదా అనే విషయాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# విద్యా సేవకు భూదానం

**రూ.4 కోట్ల విలువైన 20 గుంటలు సరస్వతి విద్యాపీఠానికి విరాళం**

**మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఉదారత**

**చేవెళ్ల సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**విద్యాభివృద్ధి, సంస్కారవంతమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న శ్రీ సరస్వతి విద్యాపీఠం సంస్థకు చేవెళ్లకు చెందిన బండారి శైలజ ఆగిరెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి (చెన్నారెడ్డి) ఉదారత చాటుకున్నారు. చేవెళ్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 4లో ఉన్న రూ.4 కోట్ల విలువైన 20 గుంటల భూమిని విద్యా పీఠానికి విరాళంగా అందజేశారు. ఈ భూమిని 10 గుంటల చొప్పున రెండు భాగాలుగా విభజించి, చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం శ్రీ సరస్వతి విద్యాపీఠం సంస్థ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారు. విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో భూమిని విరాళంగా ఇవ్వడం ఆనందంగా ఉందని బండారి శైలజ ఆగిరెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు విలువలు, సంస్కారం అందించేందుకు కృషి చేస్తున్న విద్యాపీఠానికి ఈ భూమి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం తెలంగాణ ప్రాంత కార్యదర్శి వెంకటలక్ష్మి, భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి రవీంద్రశర్మ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దశరథ్‌రెడ్డి, పూర్వ ఆచార్యులు గోపాల్‌రెడ్డి, నారాయణ, శివరాజు, భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కష్టకాలంలో ఒకరికొకరు అండగా ఆపదలో ఆత్మీయంగా తోడుగా

**ఆర్థిక సహాయాన్ని అందజేసిన పాలమాకుల ఎస్ఎస్ఎస్సి క్లాస్‌మేట్స్**

**తన వంతు సహకరించిన అందించిన క్లాస్మేట్స్ 94,95 ఎస్ఎస్సి క్లాస్ బ్యాచ్**



**కొత్తూరు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం వాల్మాకుల గ్రామం స్నేహం అంటే కేవలం కలిసి చదువుకోవడం సరదాగా గడపడం మాత్రమే కాదని జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహబంధానికి నిదర్శనమని పాలమాకుల ఎస్ఎస్సి క్లాస్‌మేట్స్ చాటిచెప్పారు ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న తమ స్నేహబంధాన్ని మరోసారి చాటుతూ కష్ట సమయంలో ఉన్న క్లాస్‌మేట్ కుటుంబానికి తమ వంతు సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.క్లాస్‌మేట్ సోదరి సమానురాలు కనకదుర్గను భర్త మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు క్లాస్‌మేట్స్ అందరి తరఫున తమ వంతుగా కొంత 70,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఒక్కరి కష్టం అందరి కష్టం క్లాస్‌మేట్స్‌గా కలిసి చదువుకున్న రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం కాలం గడిచినా మరింత బలపడాలని ఒకరి కష్టాన్ని మరొకరు అర్థం చేసుకుని అవసరమైన సమయంలో అండగా నిలవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు ఆర్థిక సహాయం కంటే ఆపద సమయంలో పక్కన నిలబడి ధైర్యం చెప్పడం తమవాళ్లమనే భరోసా కల్పించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు,మనలో ఒకరికి కష్టం వస్తే అది ఒక్కరి కష్టం కాదు మనందరి కష్టం అనే భావనతో ముందుకు సాగాలని క్లాస్‌మేట్స్ మధ్య ఉన్న ఆత్మీయత అనుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ఈ కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించి దూరప్రాంతాల నుంచి సైతం వచ్చి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతి ఒక్కరికీ క్లాస్‌మేట్స్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అలాగే తమకు సాధ్యమైనంత మేరకు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు కష్ట సమయంలో తమతో కలిసి నిలిచిన ప్రతి స్నేహితుడి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు భవిష్యత్తులోనూ క్లాస్‌మేట్స్‌లో ఎవరికైనా ఆపద ఎదురైతే అందరం ఒక్కటై అండగా నిలబడి అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటామని తెలిపారు ఈ క్రమంలో చంద్రశేఖర్ రెడ్డి విజయ్ కుమార్ గౌడ్,రవీందర్ గౌడ్,పోచయ్య,రాజకుమార్, కృష్ణ,గాంధీ నందన్,రెడ్డి,రవిగౌడ్,శంకర్,కిషన్,విట్టల్,కృష్ణ,శంకర్ 94,95 బ్యాచ్ క్లాస్మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# ఉప్పల్ పోలీస్ స్టేటస్ పరిధిలో 82 ఏళ్ల వృద్ధుడు అదృశ్యం



**ఉప్పల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** బుధవారం సాయంత్రం 6:30 గంటలకు ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో కోదారి అశోక్, తండ్రి రాములు, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం, విజయపురి కాలనీ, సాయి బాలాజీ టెంపుల్ సమీపంలో, ఉప్పల్ నివాసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, అశోక్ తండ్రి కోదారి రాములు, తండ్రి సత్తయ్య, వయస్సు 82 సంవత్సరాలు, ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో ఇంటి బాల్కనీలో కూర్చుని ఉన్నారు. కొంతసేపటి తర్వాత అశోక్ బయటకు వచ్చి చూడగా, తన తండ్రి అక్కడ కనిపించలేదు.వృద్ధుడు ఇంటి నుంచి వెళ్లే సమయంలో తన మొబైల్ ఫోన్ నంబర్ 6302128441ను ఇంట్లోనే వదిలి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, ఆయనకు కొంతకాలంగా జ్ఞాపకశక్తి లోపం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు చేసి, ఆయన ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# భర్త కనిపించకుండా పోయిన ఘటనపై ఫిర్యాదు



**ఉప్పల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** న్యూ శాంతినగర్‌కు చెందిన అండే శిరీష (33), గృహిణి తన భర్త అండే రమేష్ (35), ప్రైవేట్ ఉద్యోగి కనిపించకుండా పోయినట్లు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం, మంగళవారం రాత్రి 8:15 గంటలకు రమేష్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి వస్తానని చెప్పి వెళ్లాడు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అతని మొబైల్‌కు పలుమార్లు ఫోన్ చేయగా, ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉంది.దీంతో శిరీష ఉప్పల్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, అండే రమేష్ ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

# మానవత్వం చాటుకున్న పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శ్రీనివాస్

వైద్య సహాయంతో పాటు ఆర్థిక సాయం అందజేసిన శ్రీనివాస్ గౌడ్



**ఉప్పల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఉప్పలంచ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మందుల సంధ్య (40) మరణించడం జరిగింది 4నేలల క్రితం కాలు విరిగి పవన్ సాయి హాస్పిటల్ లో 10రోజులు పాటు హిస్పిటల్ లో ఉన్నపుడు కుడా వైద్య సహాయం అందించిన ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఉప్పాలంచ ఉప సర్పంచ్ మందుల సైదులు ద్వారా విషయం తెలుసుకున్న ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఉప్పాలంచ గ్రామం లో బాధిత కుటుంబం ఇంటి కి వంచి ( 5,000) ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసి ముందు భవిష్యత్తులో పిల్లల చదువుల కొరకు కుటుంబానికి అండగా ఉంటారని హామీ ఇవ్వడం జరిగింది నేను ఫోన్ చేసి విషయం చెప్పిన వెంటనే మానవత్వంతో స్పందించి ఆర్థిక సహకారం అందించిన పవన్ సాయి అధినేత ఆలెట్ శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఉప్పాలంచ గ్రామ ఉప సర్పంచ్ మందుల సైదులు.

# 82 ఏళ్ల వృద్ధుడు అదృశ్యం

ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఉప్పల్ ,సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి :** బుధవారం సాయంత్రం 6:30 గంటలకు ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో కోదారి అశోక్, తండ్రి రాములు, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి వ్యాపారం, విజయపురి కాలనీ, సాయి బాబా టెంపుల్ సమీపంలో, ఉప్పల్ నివాసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు ప్రకారం, అశోక్ తండ్రి కోదారి రాములు, తండ్రి సత్తయ్య, వయస్సు 82 సంవత్సరాలు, ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో ఇంటి బాల్కనీలో కూర్చుని ఉన్నారు. కొంతసేపటి తర్వాత అశోక్ బయటకు వచ్చి చూడగా, తన తండ్రి అక్కడ కనిపించలేదు.వృద్ధుడు ఇంటి నుంచి వెళ్లే సమయంలో తన మొబైల్ ఫోన్ నంబర్ 6302128441ను ఇంట్లోనే వదిలి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే, ఆయనకు కొంతకాలంగా జ్ఞాపకశక్తి లోపం ఉన్నట్లు తెలిపారు.ఈ మేరకు ఉప్పల్ పోలీసులు వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు చేసి, ఆయన ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# వైద్య విద్యకు అండగా నిలిచిన అంతారం గ్రామ పంచాయతీ

**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని అంతారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి బోరిగ అరుణ్ కుమార్ వైద్య విద్యలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు.గ్రామీణ ప్రాంతం నుంచి ఎంబిబిఎస్ సీటు సాధించిన అరుణ్ కుమార్ ను అభినందించి,గ్రామ పంచాయతీ తరపున బుధవారం ఆర్థిక సహాయం అందించారు.గ్రామ సర్పంచ్ బైరపాక జంగమ్మ బాలస్వామి 5,000 రూపాయలు,పాలకవర్గం తరపున మరో 5,000 రూపాయలు కలిపి మొత్తం 10,000 రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరపాక జంగమ్మ బాలస్వామి,ఉప సర్పంచ్ ఇంద్రకంటి లక్ష్మీ మల్లేష్ గౌడ్,వార్డు సభ్యులు బోరిగ కుమార్,తిరుమణి శేఖర్ గౌడ్,జవాజి రాములు యాదవ్,పిట్టల శ్రీవాణి లక్ష్మణ్,బుడ్డ రాధ కుమార్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ యువకులు,పెద్దలు పాల్గొన్నారు.



# జీహెచ్ఎంసీ కార్మికులతో సమానంగా వాటర్ మేన్లకు వేతనాలు ఇవ్వాలి

సిఐటీయూ శంషాబాద్ మండలం అధ్యక్షుడు సామ్యూల్

జిఓ 1181 ప్రకారం వాటర్ మినకు జీతాలు ఇవ్వాలని కోరుతూ జోనల్ కమిషనర్ చంద్రకళకు వినతి



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** జీహెచ్ఎంసీ కార్మికులతో సమానంగా వాటర్ మేన్లకు వేతనాలు ఇవ్వాలని సిఐటీయూ శంషాబాద్ మండలం అధ్యక్షుడు సామ్యూల్ డిమాండ్ చేశారు. జిఓ 1181 ప్రకారం వాటర్ మినకు జీతాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జోనల్ జోనల్ కమిషనర్ చంద్రకళకు సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచి నేటి జీహెచ్ఎంసీ వరకు దాదాపు 25 ఏళ్లుగా ప్రజలకు తాగునీటి సేవలందిస్తున్న వాటర్‌మెన్‌లు తమ గుర్తింపు లేదని అన్నారు. శంషాబాద్ గ్రామ పంచాయతీ మున్సిపాలిటీగా, అనంతరం జీహెచ్ఎంసీలో విలీనమైనప్పటికీ తమ విధుల్లో ఎలాంటి మార్పు లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నామని వాటర్‌మెన్‌లు తెలిపారు. రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ తాగునీటి సరఫరాలో కీలకంగా పనిచేస్తున్న తమకు ఇతర జీహెచ్ఎంసీ కార్మికులతో సమానంగా వేతనాలు అందడం లేదని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ నుంచి వాటర్‌మెన్‌లను హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీకి అప్పగించే ప్రతిపాదన తమ కుటుంబాలపై ఆర్థిక భారం పెంచుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ తక్కువ వేతనాలు లభించే పరిస్థితి ఉంటే తమ జీవనోపాధి దెబ్బతింటుందని చెబుతున్నారు. ఇన్నేళ్లుగా జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న తమను అదే సంస్థలో కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ మెన్ లు నరేష్, యాదగిరి, సంజీవ, సిఐటియు నాయకులు పవన్ కుమార్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో శ్రీ కాళికా మాత ఆలయ స్లాబ్ పనులు పూర్తి




**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కాళికా మాత అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా బుధవారం ఆలయ స్లాబ్ పనులు ప్రారంభించి పూర్తి చేశారు.గ్రామ ప్రజల సహకారంతో,దాతల విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.అమ్మవారి ఆలయం పూర్తయితే గ్రామానికి మరింత ఆధ్యాత్మిక శోభ వస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,వార్డు సభ్యులు మల్లీశ్వరిజంగయ్య,కుమార్,నాయకులు రాములు,రవి,దశరథం,జంగయ్య,శ్రీశైలం,ఆలయ చైర్మన్ రిక్షా జంగయ్య,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు మరింత అభివృద్ధి

ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు




**యాచారం, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలోని యాచారం, మొండి గౌరెల్లి, తక్కలపల్లి, కొత్తపల్లి, ధర్మన్నగూడ గ్రామాల్లో 6.70 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గురునాథరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, ఉప్పల భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జయప్రకాష్, పలువురు నాయకులతోపాటు అధికారులు పాల్గొన్నారు.

# నేడు తలకొండపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద నేడు సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించనున్నట్లు తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.వానాకాలం పంటలో వరి సాగు చేసిన రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న వడ్లను పీఏసీఎస్ కేంద్రంలో కొనుగోలు చేస్తామని చెప్పారు.రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి,నిర్ణీత తేమ శాతంతో తీసుకురావాలని సూచించారు.ఈ ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ్మ ముదిరాజ్,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సర్పంచ్ కడికేల శేఖర్ యాదవ్,డైరెక్టర్లు,రైతులు,నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

# పండ్ల మార్కెట్ సమీపంలో పాల వ్యాన్‌కు అగ్నిప్రమాదం

విద్యుత్ వైరు పడటంతో షార్ట్ సర్క్యూట్.. తప్పిన ప్రాణాపాయం




**అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** అబ్దుల్లాపూర్‌మెట్టు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తగూడెం పండ్ల మార్కెట్ సమీపంలో బుధవారం పాల వ్యాన్‌కు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపక్కన నిలిపి ఉంచిన పాల వ్యాన్‌పై విద్యుత్ వైరు పడటంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగినట్లు అబ్దుల్లాపూర్‌మెట్టు ఇన్‌స్పెక్టర్ వై. అశోక్‌రెడ్డి తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా, తోట్లవల్లూరు మండలం, వలివరుపాలెం గ్రామానికి చెందిన చింతకుంట జయరాజ్ (51) విజయవాడ నుంచి ఎల్బీనగర్‌కు విజయ డెయిరీ పాలను వ్యాన్‌లో ప్రతిరోజూ సరఫరా చేస్తుంటారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 29న విజయవాడలో పాల లోడుతో ఏపీ 39 వీఈ 5007 నంబరు గల వ్యాన్‌లో బయలుదేరి ఎల్బీనగర్‌కు చేరుకున్నారు. పాలను అన్‌లోడ్ చేసిన అనంతరం సెప్టెంబర్ 30న మధ్యాహ్నం 12 గంటల సమయంలో తిరిగి విజయవాడకు బయలుదేరారు. మార్గమధ్యలో మధ్యాహ్నం 12.50 గంటల సమయంలో కొత్తగూడెం పండ్ల మార్కెట్ సమీపంలో టీ తాగేందుకు వ్యాన్‌ను రోడ్డుపక్కన నిలిపారు.టీ తాగి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వ్యాన్ వద్దకు తిరిగి వచ్చేసరికి వాహనం మంటల్లో చిక్కుకుని ఉండటాన్ని గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. నిలిపి ఉంచిన వ్యాన్‌పై విద్యుత్ వైరు పడటంతో షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదం సంభవించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారని ఇన్‌స్పెక్టర్ వై. అశోక్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వెల్జాల్ లో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం..



**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ లు పేర్కొన్నారు.తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ,బీఆర్ఎస్ యువ నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కామినేని హాస్పిటల్ ఎల్.బి.నగర్ వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ,షుగర్,కంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.అనంతరం జ్వరం,జలుబు,నొప్పులు,బలానికి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విజయలక్ష్మి విజయ్ కుమార్,జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజిబూర్ రెహమాన్,శేఖర్,నరేందర్ గౌడ్,రాజేందర్ రెడ్డి,గన్నోజు రవి,శ్రీశైలం,సువర్ణ,యాదమ్మ,కామినేని హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఇంటి నిర్మాణానికి అండగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబానికి చెందిన రాజమౌని శేఖర్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు.పేదింటి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని ఇంటి నిర్మాణం కొనసాగించేందుకు అవసరమైన సిమెంట్ ను బుధవారం అందజేసి అండగా నిలిచారు.ఆపద సమయంలో తమ కుటుంబానికి సహాయం అందించి,సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు తోడ్పాటు అందించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డికి రాజమౌని శేఖర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నిరుపేద కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సహాయం అందిస్తున్న సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సేవలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# కనుచూపుమేరా కనిపించని ఇంటిగ్రేటెడ్ పాఠశాల

**దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కోవడాన్ని ఖండిస్తున్నాం**

**వ్యక్తిగత దూషణలను చేయడం సరికాదు**

**అభివృద్ధి చేసి చూపించండి**

**ప్రతిపక్షంలో ఉన్న మేము తప్పులను ఎత్తి చూపకూడదా**



**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంతవరకు ప్రారంభం కూడా కాకపోవడం శోచనీయమని మండల బిఆర్ఎస్ నాయకులు అరవింద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, లక్ష్మప్ప, లాలూ ముదిరాజ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం యాలాల మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంతో ఆర్భాటంగా శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంతవరకు ప్రారంభించకపోవడం ఏమిటన్నారు. కనీసం ఒక రాయి కూడా పాఠశాల నిర్మాణానికి వేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్న కాంగ్రెస్ నాయకుల మాటలు చేతలలో లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. వ్యక్తిగత దూషణలు చేస్తూ ప్రతిపక్ష నాయకుల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల పేరుతో అక్రమ మట్టి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఇన్ని నెలలు గడిచిన కనీసం పాఠశాల ప్రారంభానికి ఒక ఇటుక కూడా పెట్టలేదన్నారు. అభివృద్ధి అభివృద్ధి అని చెప్పుకునే కాంగ్రెస్, చేతలలో అభివృద్ధి చేయకుండా సమయాన్ని వృధా చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. అక్రమ ఇసుక, మట్టి వ్యాపారాలతో కాంగ్రెస్ లో కొంతమంది నాయకులు తల మునకలై మండల అభివృద్ధికి తిలోదకాలు ఇచ్చారన్నారు. బెన్నూరు గ్రామ ప్రాంతంలోని పొలాలు కాలుష్యం కోరల్లో చిక్కి కంపెనీ వెదజల్లే దుర్గంధాలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజలు తాగే కాగ్నా నీటిని కంపెనీ కాలుష్య వ్యర్థాలు కలుషితం చేస్తూ ప్రజలకు అనారోగ్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తాము చేస్తున్న కార్యకలాపాలను మానుకొని మండల అభివృద్ధిపై తమ దృష్టి సారించాలన్నారు. మండల అభివృద్ధికి తాము ఎప్పుడు వ్యతిరేకం కాదన్నారు. మండల అభివృద్ధిని మరిచి వ్యక్తిగత అభివృద్ధి కోసం పాకులాడే నాయకుల వ్యవహార శైలి పట్ల తాము తీవ్ర అసంతృప్తితో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో శరణ్ భూపాల్, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ భవనాల పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

**నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి**

**డీజీ మహేష్ భగవత్**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్లు, సీఐ కార్యాలయాల భవనాలను తెలంగాణ రాష్ట్ర లా అండ్ ఆర్డర్ డీజీ, తెలంగాణ పోలీస్ హౌసింగ్ ఇన్‌ఫ్రాటెక్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మహేష్ భగవత్ బుధవారం పరిశీలించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా బొంరాస్‌పేట్, కొడంగల్ పోలీస్ స్టేషన్లు, కొడంగల్ సీఐ కార్యాలయం, దుద్యాల పోలీస్ స్టేషన్‌లలో జరుగుతున్న నిర్మాణ పనులను డీజీ పరిశీలించారు. భవనాల్లో గదుల ఏర్పాటు, సిబ్బందికి కల్పిస్తున్న మౌలిక వసతులు, కార్యాలయ విభాగాలు, విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్యం తదితర సౌకర్యాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించేలా భవనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా గదుల్లో మార్పులు, అదనపు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఉపయోగించే మెటీరియల్ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని డీజీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్లు సౌకర్యవంతంగా, భద్రంగా ఉండేలా ఏర్పాట్లు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే వాతావరణం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, డీఎస్పీ ఎన్. శ్రీనివాస్, సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐలు వెంకట రమణ, శ్రీశైలం, వేణుకుమార్, సత్యనారాయణ, ఆర్ఎస్ఐలు శివ, సిద్ధిఖ్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, పోలీస్ హౌసింగ్ సంస్థకు చెందిన ఈఈ వైబీ శ్రీనివాస్ రావు, డీఈఈ బాలాజీ దాస్, ఏఈ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం

**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి** మండల స్థాయిలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును సమీక్షించడానికి నిర్వహించే కీలకమైన సమావేశమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం యాలాల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు మరియు వ్యవసాయ రంగం లో ఏ సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సర్వసభ్య సమావేశం అంటే ప్రతి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహారం అందిస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కచ్చితంగా పెంచాలన్నారు.. సర్వసభ్య సమావేశానికి, సర్వసభ్య సమావేశానికి మధ్య సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. జుంపల్లి ప్రాజెక్టు పూర్తి కావస్తుందన్నారు. కోట్పల్లి ప్రాజెక్టు తొంభై శాతం పూర్తి అయిందన్నారు. శివసాగర్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అంతకుముందు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనిజ, పిఎసిఎస్ చైర్మన్ అనిల్ కుమార్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధికి సహకార సంఘాలే బలమైన వేదిక: ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి

**రూ.10 లక్షల చెక్కుల పంపిణీ -- పిఏసిఎస్ సేవలను మరింత విస్తరించాలని సూచన**



**పరిగి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) పాత్ర కీలకమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.పరిగి పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పార్థసారథి పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన పరిగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ ద్వారా రైతులకు అందుతున్న సేవలు, సహకార సంఘం కార్యకలాపాలు, రైతు సంక్షేమ కార్యక్రమాలపై జనరల్ బాడీ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.రైతులకు అవసరమైన సహకారాన్ని మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు పిఏసిఎస్ ద్వారా కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం రైతులకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్న ఆయన, విత్తనాలు, రుణాలు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో రైతులకు చేరేలా పిఏసిఎస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రాజపుల్ల రెడ్డి, డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో కొత్త వీధి దీపాల ఏర్పాటు

**రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు సదుపాయం**



**పరిగి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ 8వ వార్డులో ప్రజల సౌకర్యార్థం కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ తెలిపారు. రాత్రివేళల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వీధుల్లో తగినంత వెలుతురు ఉండేలా అవసరమైన ప్రాంతాల్లో ఈ దీపాలను ఏర్పాటు చేసినట్లు ఆమె అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మూలవత్ హనుమంతు, వడ్డె అంజి, ముజామ్మిల్‌తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

కొత్త వీధి దీపాల ఏర్పాటుతో రాత్రి వేళల్లో రాకపోకలు సులభతరమవుతాయని, భద్రతా పరంగా కూడా ప్రయోజనం కలుగుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 92 మంది కంటి ఆపరేషన్ పేషెంట్లకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో జూలై నెలలో తలకొండపల్లిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించుకున్న 153 మందిలో,కంటి అద్దాలు అవసరమైన 92 మందికి బుధవారం వారి గ్రామాల్లో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచన మేరకు ఐక్యత ఫౌండేషన్ బృందం సభ్యులు పేషెంట్లు ఉన్న గ్రామాలకు స్వయంగా వెళ్లి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యుల సూచనల మేరకు అవసరమైన కంటి అద్దాలను అందజేశారు.కేవలం కంటి శస్త్రచికిత్సలతో సేవను ముగించకుండా,శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం,అవసరమైన వైద్య సూచనలు అందించడం,కంటి అద్దాలు అవసరమైన వారికి వాటిని అందించడం ద్వారా నిరంతరం అండగా నిలుస్తున్నామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.పేద ప్రజలకు కంటి చూపు విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలన్నదే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లక్ష్యమని వారు పేర్కొన్నారు.అందులో భాగంగానే పేషెంట్ల పరిస్థితిని స్వయంగా తెలుసుకుని, అవసరమైన వారికి వారి గ్రామాలకే వెళ్లి కంటి అద్దాలు అందిస్తున్నామని తెలిపారు.కంటి అద్దాలు అందుకున్న పేషెంట్లు తమ గ్రామాలకు వచ్చి తమ పరిస్థితిని తెలుసుకుని ఉచితంగా కంటి అద్దాలు అందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి,ఐక్యత ఫౌండేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కళ్యాణ్ నాయక్,రమేష్ యాదవ్,నరేందర్ గౌడ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బొడ్రాయి కమిటీ సమావేశం

**ఉప్పల్, సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి :** ఉప్పల్ బొడ్రాయిని పునః ప్రతిష్ట చేసుకొని సుమారు 11 సంవత్సరములు దాటి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బొడ్రాయి కమిటీ ఆదివారం నాలుగో తారీఖున ఉదయం 9 గంటలకు బొడ్రాయి సమీపంలో సమావేశం ఏర్పాటు చేసినది ఈ సందర్భంగా ఉప్పల్ గ్రామ,పుర, ప్రముఖులు, భక్తులు ప్రజలు ఈ సమావేశంలో పాల్గొనాలని కమిటీ విజ్ఞప్తి చేసింది

# విద్యార్థులకు యూనిఫాం అందజేత

**సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం**



**బంట్వారం సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రెండవ జత యూనిఫామ్ స్థానిక సర్పంచ్ మల్లేశం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, క్రమశిక్షణతో విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించి, అమ్మానాన్నలకు ఉపాధ్యాయులకు మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, విద్యార్థుల విద్య అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు, విద్యార్థులు యూనిఫామ్ లను పరిశుభ్రంగా, చక్కగా ధరించి పాఠశాలకు హాజరు కావాలని కోరారు, అనంతరం యూనిఫామ్ అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్మన్ భ్రమరాంబ, ఎంఈఓ సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి

**అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా అవగాహన కల్పించాలి**

**మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఈ మేరకు బుధవారం ముఖ్య నాయకులతో సమావేశమై ఓటర్ల నమోదు ప్రక్రియపై చర్చించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హులైన వారు ఎవరూ ఓటు నమోదుకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఓటరు తన హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు రామ్‌రెడ్డితో పాటు పట్టణ, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# యూఎల్‌సీ భూముల రిజిస్ట్రేషన్లు నో!

రంగారెడ్డి

అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) భూముల్లోని ప్లాట్లు, ఫాట్లు, ఇళ్ల నిర్మాణాలను రిజిస్టర్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ససేమిరా అంటున్నారు. తమకు వీటికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు లేవంటూ దాటవేస్తున్నారు. వాస్తవానికి నిషేధిత జాబితా (22ఏ) ఉన్నా హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, జీహెచ్‌ఎంసీలు అనుమతులున్న లే అవుట్‌లు లేదా నిర్మాణాల రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. తద్వారా లక్షలాది మందికి ఉపశమనం కలుగుతుందని స్పష్టం చేసింది. కానీ యూఎల్‌సీ భూముల విషయంలో స్పష్టత ఇవ్వలేదంటూ సబ్ రిజిస్ట్రార్‌లు రిజిస్ట్రేషన్లు చేయడానికి నిరాకరిస్తున్నారు. యూఎల్‌సీ భూముల క్రమద్ధీకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఉన్నాయి తప్ప...రిజిస్ట్రేషన్ చేయాలంటూ తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని వారు చెబుతున్నారు. 2016కు ముందు యూఎల్‌సీ భూమల క్రమబద్దీకరణ చేసుకున్న దరఖాస్తులు మాత్రమే పరిశీలించాలంటూ కలెక్టర్‌కు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అంటున్నారు. అయితే ఈ పది సంవత్సరాల కాలంలో యూఎల్‌సీ భూముల్లో వేలాది కాలనీలు, నిర్మాణాలు వెలిశాయి. ఆయా కాలనీల్లోని భవనాలు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ల గురించి ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి ప్రదర్శించడం లక్షలాది మంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. యూఎల్‌సీ భూముల్లో పురపాలక సంస్థలు అనుమతులు ఇచ్చినా.. ఆ భూములకు లింక్ డాక్యుమెంట్లు ఉన్నా అలాంటి వాటికి సంబంధించి ప్రజలకు మాత్రం ఎలాంటి ఉపశమనం లేదని వారు తీవ్ర అందోళన వ్యక్తం చేస్తున్నారు. 2016 సంవత్సరంలోనే యూఎల్‌సీ భూములను క్రమబద్ధం చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో.. దాదాపు 14 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. కానీ వాటిపై పదేళ్లపాటు ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా కాలాయాపన చేశారు. ఆ తర్వాత కూడా వందలాది కాలనీలు వెలిశాయని, అందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నా.. ఇప్పుడు యూఎల్‌సీ భూములంటూ వాటికి రిజిస్ట్రేషన్‌లు చేయడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అత్యవసరానికి విక్రయించుకోవాలన్నా కూడా రిజిస్ట్రేషన్ వెసులుబాటు లేకుండా పోయిందని వాపోతున్నారు.

**మంత్రి ఆదేశాలు బేఖాతర్**

హెచ్‌ఎండీఏ, డీటీసీపీ, జీహెచ్‌ఎంసీలు అనుమతి ఇచ్చిన లే అవుట్లలోని ప్లాట్లు, ఇళ్లను రిజిస్ట్రేషన్ చేయాలని సెప్టెంబర్ 24న ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సరూర్‌నగర్ మండలం రోషన్‌దౌలాకు చెందిన ఓ బాధితుడు తన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయాలని ఇటీవల ఎల్బీనగర్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని ఆశ్రయించగా, ఇందుకు ఆమె నిరాకరించారు. 'మీ ఆస్తి ఇప్పటికీ నిషేధిత జాబితాలోనే ఉంది. కలెక్టర్ నుంచి ఎన్‌ఓసీ తెచ్చుకోవాలి'అని చెప్పి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను దాటవేశారు. దీంతో సదరు బాధితుడు ఆ శాఖ ఐజీకి ఫిర్యాదు చేశారు. యూఎల్‌సీ భూముల రిజిస్ట్రేషన్లు ఆపొద్దంటూ 2026 జూన్ 6న హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను బాధితుడు సదరు ఎస్‌ఆర్‌ఓకు చూపించినా అంగీకరించకపోవడం గమనార్హం. మంత్రి సహా ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాలు ఉన్నా..అధికారుల వైఖరిలో మార్పులేకుండా పోయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి.

**పెద్ద అంబర్‌పేటలో డబుల్ రిజిస్ట్రేషన్**

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్ద అంబర్‌పేట్ పరిధిలోని తట్టి అన్నారంలో ఒకే ప్లాట్‌కు డబుల్ రిజిస్ట్రేషన్ కలకలం రేపింది. కోర్టు కేసు ఉన్న ఖాళీ స్థలానికి సదరు సబ్ రిజిస్ట్రార్ మళ్లీ రిజిస్ట్రేషన్ చేయడం వివాదాస్పదమైంది. మూడు రోజుల క్రితం బాధితులు ఏకంగా పెద్ద అంబర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు ముందు ఆందోళనకు దిగారు. ఆరు నెలల క్రితమే కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల కాపీని సబ్ రిజిస్ట్రార్‌కు అందజేసినప్పటికీ..ఆయన ఉద్దేశపూర్వకంగానే తొక్కిపెట్టారని బాధితులు ఆరోపిస్తున్నారు.

# రైతు పక్షపాతికి తగిన గౌరవం



**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** పక్షపాతి, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డికి తగిన గౌరవం లభించడం ఆనందంగా ఉందని యాలాల పిఎసిఎస్ చైర్మన్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం తట్టేపల్లి పిఎసిఎస్ సర్వసభ్య సమావేశంలో వారు పాల్గొని నూతనంగా ఎన్నికైన తట్టేపల్లి పిఎసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిస్వార్ధ జీవితం గడుపుతూ రైతుల పక్షాన అనుక్షణం ఉంటూ ప్రజా నాయకుడిగా పేరుపొందిన మహిపాల్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం సముచితస్థానం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. మహిపాల్ రెడ్డి నేతృత్వంలో పిఎసిఎస్ అభివృద్ధి పథంలో దూసుకెల్లడం ఖాయమన్నారు. అనంతరం యాలాల మండల పిఎసిఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్ ను తట్టేపల్లి పిఎసిఎస్ చైర్మన్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మొగులప్ప తదితరులు ఉన్నారు.

# .అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం



**యాలాల్ సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి** యలాల్ మండల అక్కంపల్లి గ్రామసేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని యాలాల మండలం అక్కంపల్లి గ్రామంలో బిజెపి కార్యకర్త దస్తప్ప మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలోసర్పంచ్ రాళ్లపేట లక్ష్మి రాములు, ఉప సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన "అంగన్ మిలన్ -- సేవా" కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అంగన్వాడీ టీచర్ నవనీత, ఆయా లక్ష్మి లను ఘనంగా సన్మానించి, వారి సేవలను గుర్తిస్తూ చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు.

# మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన







హెల్మెట్ ధరించాలి.. మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి
డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం
సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
పోలీస్ కళాబృందం

**కామారెడ్డి,** మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కామారెడ్డి జిల్లా బస్టాండ్ ఆవరణలో బుధవారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు మాటలు, పాటలు, కళారూపాల ద్వారా ప్రయాణికులకు పలు సూచనలు చేశారు.మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి, ఇతర డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన సమాచారాన్ని 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే వస్తువులు, అనుమానాస్పద కార్యకలాపాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత**

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కళాబృందం సూచించింది. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని, మోసపూరిత కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ నేరాల టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

**రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

**మహిళల భద్రతకు షీ టీమ్**

మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. షీ టీమ్ నంబర్: 8712686094కు సమాచారం అందించవచ్చని తెలిపారు. అదేవిధంగా బస్టాండ్, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులు తమ విలువైన వస్తువులు, బ్యాగులు, మొబైల్ ఫోన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. దొంగతనాలు, మోసాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుళ్లు రామంచ తిరుపతి, యు. శేషారావు, కానిస్టేబుళ్లు ప్రభాకర్, సాయిలు మాటలు, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి షీ టీమ్ సభ్యులు పీసీ భూమయ్య, డబ్ల్యూపీసీ ప్రవీణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆధునిక సాగుతో అధిక ఆదాయం పొందాలి

రైతులకు ఉద్యాన పథకాలపై అవగాహన
జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఎ సత్తార్



**హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):** ఉద్యాన శాఖ అందిస్తున్న పథకాలు, రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి ఎం.ఏ. సత్తార్ సూచించారు. బుధవారం చెల్లాపూర్ రైతువేదికలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, రాయితీలను అధికారులు వివరించారు. బాంబూ మిషన్ ద్వారా వెదురు సాగు చేపట్టి అదనపు ఆదాయం పొందే అవకాశాలను రైతులకు తెలియజేశారు. నీటి కుంటలు, తీగ పందిళ్ల ఏర్పాటుకు 50 శాతం సబ్సిడీ, స్ప్రింక్లర్, డ్రిప్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులకు 70 నుంచి 90 శాతం వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేందుకు సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు విత్తనాలతో పాటు కూరగాయల తోటల ఏర్పాటుకు సబ్సిడీపై నారు మొక్కలు అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ అధికారి విజయ్ కుమార్, కొడంగల్ ఉద్యాన అధికారి సురేంద్రనాథ్, ఏవో తులసి, హెచ్‌ఈవో బాబ్యా నాయక్, ఎకోఫామ్, అరకు ఎఫ్‌పీవో సిబ్బంది తో పాటు చెల్లాపూర్ సర్పంచ్ రోజా రమేష్, ఈర్లపల్లి సర్పంచ్ వెంకట్ రాములు, ఇతర గ్రామాల సర్పంచులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవో 6ను వెంటనే అమలు చేయాలి.

**అమలు కోసం స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలి.**



**నిజామాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాలు జీవో 6ను అమలు చేయాలని, జీవో నం.6 అమలుకై స్పెషల్ స్క్వాడ్ ను నియమించాలనీ డిమాండ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డీఆర్ఓ గీతకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, సుధాకర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మూడు కేటగిరీలుగా కనీస వేతనాలను ప్రకటించారన్నారు. ఆ వెలుగులో రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1న గెజిట్ విడుదల చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం 14 వేల నుండి 20 వేల వరకు కనీస వేతనాలు ఉండాలన్నారు. ఈ జీవో ద్వారా కోటి మంది కార్మికులు లబ్ధి పొందుతున్నారని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కానీ ఆచరణలో ఇది అమలు కావడం లేదని ఆరోపించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ, మున్సిపల్, ఆశ, అంగన్వాడిల్లో ఇప్పటికీ ఈ జీవో అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి 6500 నుండి 12 వేల వరకు మాత్రమే వేతనాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ ప్రైవేటు, కార్పొరేట్ పరిశ్రమలు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు కూడా ఈ జీవో అమలు కావడం లేదన్నారు. వాస్తవానికి పెరుగుతున్న ధరలకు ఇస్తున్న వేతనాలకు పొంతనలేదని, జీవో 6 ప్రకారం ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు కూడా సరిపోవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఈ జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని, ఈ జీవో అమలు కోసం ప్రత్యేక స్క్వాడ్ ను నియమించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శులు బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, రవి, లింగం, తారాచంద్, సుమలత, రాధా, సుమ, పద్మ, లింగం, గంగాధర్, రాజన్న, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై పలు తీర్మానాలు

**ముప్కాల్ :** ముప్కాల్ మండలం రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో అధ్యక్షులు కోమటిశెట్టి గంగాధర్, జాక్క రాజేశ్వర్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను సంఘ కార్యదర్శులు రైతులకు చదివి వినిపించారు. సంఘం జమా-ఖర్చులు, ఆదాయ-వ్యయ వివరాలను సభలో వెల్లడించారు. అనంతరం రైతుల సమస్యలు, ఎరువుల సరఫరా తదితర అంశాలపై సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కొత్త ఎరువుల యాప్ రైతులకు, సొసైటీ సిబ్బందికి కష్టతరంగా ఉందని, దాని స్థానంలో గతంలో వినియోగించిన యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేపట్టాలని తీర్మానించారు. అలాగే ఎకరానికి ప్రస్తుతం కేటాయిస్తున్న రెండు యూరియా బస్తాలు సరిపోవడం లేదని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో రెండు బస్తాలు అందించాలని కోరారు. యూరియా రవాణా ఛార్జీలను తొలగించాలని, సన్న వడ్లకు ప్రభుత్వం తప్పనిసరిగా బోనస్ అందించాలని కోరుతూ తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కోమటిశెట్టి గంగాధర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
సమావేశంలో సంఘం డైరెక్టర్లు కోమటిశెట్టి చింటూ, ఆకుల రమేష్, బుయ్య రాజన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీగా రవీందర్ నియామకం

**బాల్కొండ :** నిజామాబాద్ జిల్లాభీంగల్: భారతీయ జనతా పార్టీ జిల్లా దినేష్ పటేల్ కుల ధరి ఎంపీ అరవింద్ భారతీయ జనతా పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీగా, బీజేపీ యువమోర్చా సెక్రటరీగా రవీందర్‌ను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ పట్ల ఆయన చేస్తున్న సేవలు, యువతలో చురుకైన పాత్రను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.రవీందర్‌కు నూతన బాధ్యతలు దక్కడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# సొసైటీ ఆధ్వర్యంలో మహాజన సభ.

**రెంజల్ :** రెంజల్ మండలంలోని దూపల్లి, నీల గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మహాజన సభ నిర్వహించారు. ఈ మహాజనసభలో ఆదాయ, వ్యయాలను కార్యదర్శిలు చదివి వినిపించారు.

# కొత్తపల్లి సర్పంచ్ ఇంటిపై దుండగుల దాడి



**కోటపల్లి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ హేమలతశ్రీశైలం దంపతుల ఇంటిపై మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో గుర్తుతెలియని దుండగులు రాళ్లతో దాడికి పాల్పడిన ఘటనపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ నాయకత్వంలో వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, కోటపల్లి మండల అధ్యక్షుడు శివకుమార్, తాండూర్ బీజేపీ టౌన్ అధ్యక్షుడు నాగారం మల్లేశం, కొత్తపల్లి సర్పంచ్ నాగారం శ్రీశైలం తదితరులు గ్రామస్తులతో కలిసి కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన నిందితులను త్వరితగతిన పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. నిందితులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగితే జిల్లా స్థాయిలో ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు హెచ్చరించారు.